



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 199 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 30 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-


### రాజకీయాలపై వెంకయ్యనాయుడు

## షాకింగ్ కామెంట్స్



విజయవాడ: **విశ్వంవాయిస్ న్యూస్ :** పార్టీల ఫిరాయింపులపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. గతంలో రాజకీయ పార్టీల నేతలు వారి అజెండా ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లేవారని అన్నారు. ఇప్పుడు కేవలం కొంతమంది నాయకుల పేర్లతో వెళుతున్నారని చెప్పారు. అధికారంలోకి వస్తే ఈ పనులు చేస్తామని చెప్పేవాళ్లు ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు పార్టీలు మారడం బాగా అలవాటుగా మారిందన్నారు. పార్టీ ఫిరాయింపులు అనేవి ప్రజాస్వామ్య విరుద్ధం.. ఇటీవల మంచినీళ్లు తాగినంత ఈజీగా పార్టీ మారిపోతున్నారని

మిగతా 2

## మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్?

### మనసు మార్చుకున్న పోసాని



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సినీనటుడు పోసాని క్రిష్ణ మురళి తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవ్వాలని డిసైడ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. అరెస్టుకు ముందు రాజకీయాలకు గుడ్ బై చెప్పిన సినీ నటుడు పోసాని క్రిష్ణమురళి తన నిర్ణయాన్ని మార్చుకునే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. వివిధ కేసుల్లో అరెస్టు అయి 24 రోజుల పాటు జైలు జీవితం గడిపిన పోసాని రాజకీయాల నుంచి వైదొలగాలనే నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుంటున్నట్లు తెలుస్తోంది. తాను రాజకీయాలకు దూరంగా ఉండాలని అనుకున్నా కేసుల్లో సుదీర్ఘ సమయం విచారణ ఎదుర్కోవాల్సి వున్నందున రాజకీయ అండ ఉండాలని భావిస్తున్న పోసాని వైసీపీలో తిరిగి యాక్టివ్ కావాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. సినీనటుడు పోసాని క్రిష్ణమురళి

మిగతా 2

## ప్రపంచం దృష్టంతా భారత్‌పైనే !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** వాట్ ఇండియా థింక్స్ టుడే శిఖరాగ్ర సదస్సుకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమ్మిట్‌లో ప్రధాని మోదీ మాట్లాడుతూ , భారతదేశం ప్రపంచ క్రమంలో పాల్గొనడమే కాకుండా దాని భవిష్యత్తును సురక్షితంగా మరియు భద్రంగా మార్చుకోవడానికి కూడా దోహదపడుతుందని అన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి దర్యాప్తు సంస్థలను విమర్శించినందుకు ప్రతిపక్ష పార్టీలను స్పష్టంగా విమర్శిస్తూ, "ప్రజా ధనాన్ని దోచుకున్న వారు దానిని తిరిగి ఇవ్వవలసి వచ్చింది" అని అన్నారు. 22,000 కోట్లకు పైగా రికవరీ చేసింది. ఈ డబ్బును దోచుకున్న వారికి చట్టబద్ధంగా తిరిగి ఇస్తున్నారు" అని ఆయన అన్నారు. తన

మిగతా 2

## రికార్డులు సృష్టించేది.. బద్దలు కొట్టేది టీడీపీనే

### మంత్రి నారా లోకేష్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ ఆవిర్భావమే ఒక సంచలనమని... పార్టీ మొదటి గెలుపు ఒక చరిత్ర అని మంత్రి నారా లోకేష్ అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ సభలో మంత్రి మాట్లాడుతూ... రాజకీయాల్లో రికార్డులు సృష్టించాలన్నా.. వాటిని బద్దలు కొట్టాలన్నా టీడీపీకే సాధ్యమన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన వ్యక్తి ఎన్టీఆర్ అని... తెలుగు ప్రజల గుండె చప్పుడుగా మారిన వ్యక్తి అన్న ఎన్టీఆర్ అని కొనియాడారు. 43ఏళ్ల క్రితం టీడీపీకి పునాది వేసింది అన్న ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి తెలుగు వారి సత్తా ఏంటో ఢిల్లీకి చూపించారన్నారు. 43 ఏళ్ల ప్రయాణంలో ఎన్నో విజయాలు చూశామని

మిగతా 2




***తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అంటే 1983 జనవరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అద్భుతమైన విజయంతో ఎవరూ చెరపలేని రికార్డును సృష్టించింది. ఎన్టీఆర్ నాయకత్వంలో టీడీపీ 294 సీట్లలో 202 గెలుచుకుంది. ఈ విజయం భారత రాజకీయాల్లోనే పెను సంచలనం సృష్టించింది. స్వతంత్ర భారత చరిత్రలో తొలగించిన ముఖ్యమంత్రి తిరిగి సీఎం కావడం ఎన్టీఆర్ ఒక్కరికే సాధ్యమైంది.***

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించేందుకు ఆ పార్టీ నాయకత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం 9 గంటలకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో అట్టహాసంగా వేడుకలు నిర్వహించనున్నారు. జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించి, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆవిర్భావ సభను ప్రారంభిస్తారు. ఈ వేడుకల్లో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్, రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్, పొలిట్‌బ్యూరో

మిగతా 2

### రగులుతున్న

## పిఠాపురం వర్మ



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో రాజకీయాల్లో కొత్త సమీకరణాలు తెర మీదకు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువు తీరి పది నెలలు పూర్తవుతోంది. మూడు పార్టీలు కూటమిగా కొన సాగుతూనే తమ బలం పెంచుకునే వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తాజాగా జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో వైసీపీ మెజార్టీ సీట్లు గెలుచుకోవటం తో రాజకీయం కొత్త టర్న్ తీసుకుంటోంది. ఇదే సమయంలో పిఠాపురంలో రాజకీయంగా లెక్కలు మారుతున్నాయి. టీడీపీ నేత వర్మ కు మద్దతు పెరుగుతోంది. ఇక, వర్మకు స్థానికుల నుంచి కొత్త డిమాండ్ వస్తోంది. ఈ పరిణామాలు ఆసక్తి కరంగా మారు తున్నాయి. అమలు కాని హామీ పిఠాపురం వర్మ. ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో అందరిలోనూ చర్చగా మారారు. పిఠాపురం లో పవన్ కోసం సీటు త్యాగం చేసిన వర్మకు నాడు ఎమ్మెల్సీ

మిగతా 2




(మొదటిపేజీ తరువాయి)

## షాకింగ్ కామెంట్స్

వెంకయ్యనాయుడు షాకింగ్ కామెంట్స్ చేశారు.

**ఆ చట్టం తేవాలి :** ఆ పార్టీలో వారు ఇటు.. ఈ పార్టీలో వారు అటు.. రావడం పరిపాటిగా మారిందని వెంకయ్యనాయుడు హాట్ కామెంట్స్ చేశారు. పార్టీ ఫిరాయింపులను నిషేధిస్తూ... చట్టం తేవాలని కోరారు. ప్రస్తుతం ఉన్న చట్టాల్లో లొసుగులు ఉండటంతో.. వాటిని చూసుకుని మారిపోతున్నారని విమర్శించారు. పార్టీ మారినా పదవులు తీసుకోకుండా ఉంటే... అది ఉల్లంఘన కింద రాదంట అని చెప్పారు. ఎంతమంది పార్టీలు మారినా... ఆ పదవికి రాజీనామా చేయాలనే విధంగా చట్టం చేయాలని అన్నారు. పార్టీ ఫిరాయింపులను నిరోధించేలా చట్టం అమలు చేస్తేనే.. పార్టీలు మారే విధానం పోతుందని వెంకయ్యనాయుడు చెప్పారు.

**ప్రజల ఆలోచన మారాలి :** 'ప్రజల ఆలోచన విధానంపైనా వెంకయ్యనాయుడు వ్యంగోక్తులు చేశారు. సెలెక్షన్, కలెక్షన్, ఎలెక్షన్ అనే విధానం వల్ల దేశానికి, ప్రజలకు మంచి జరుగుతుందని చెప్పారు. ఇప్పుడు అది ఫ్రీ, ఇది ఫ్రీ అని అధికారం కోసం ప్రజలను మాయ చేస్తున్నారు. ఉచితంగా ఇస్తామంటే ఎవరూ కాదనరు.. రాజకీయ పార్టీల నేతలు అందుకే ఉచిత హామీలు ఇస్తున్నారు. క్యారెక్టర్, క్యాలిబర్, కెపాసిటీ, కాండాక్టు ఉన్న వారినే ప్రజలు ఎన్నుకోవాలి. కానీ ప్రజలు కూడా క్యాస్ట్, కమ్యూనిటీ, క్యాష్, క్రిమినాలిటీ.. చూడటం విచారకరం. ఆ నాలుగు సీలు పోయి.. ఈసీలనే ఇప్పుడు చూస్తున్నారు. కులం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ప్రయోజనం పొందిన వారు కూడా ఉన్నారు. రాజకీయ ప్రయోజనాలు పక్కన పెట్టి.. తాత్కాలికంగా ఇచ్చేవాటిని నిలిపివేయాలి. ప్రజలు కూడా ఉచితాలకు ఆశపడి.. మీ పిల్లల భవిష్యత్‌ను నాశనం చేయొద్దు' అని వెంకయ్యనాయుడు హితవు పలికారు.

**పెట్టిన పెట్టుబడి రాబడుతారు :** 'ప్రజల్లో వచ్చిన మార్పును గమనించి రాజకీయ పార్టీలు నడుచుకోవాలి. ఎన్నికల్లో ఒక ఎమ్మెల్యే రూ. 20 నుంచి రూ. 30 కోట్లు ఖర్చు పెడుతున్నారు. అంత డబ్బు పెట్టుబడి పెడితే.. వాటిని రాబట్టుకునేందుకే చూస్తారు. మన భవిష్యత్‌కు మనం ఓటు వేస్తున్నామనేది ప్రజలు ఆలోచన చేయాలి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రూ. 55వేల కోట్లు ఖర్చుగా అంచనా వేశారు. 2024 ఎన్నికల్లో రూ. 1.35 లక్షల కోట్లు ఖర్చు అయినట్లు నిర్ధారించారు. ఇంటింటికీ పోయి రాజకీయ నాయకులు ఏం చేస్తారో తెలుసుగా.. అవి లెక్కేస్తే.. చెప్పక్కర్లేదు. అందుకే ఒకే దేశం, ఒకే ఎన్నిక విధానం ద్వారా ప్రభుత్వానికి, రాజకీయ నాయకులకు ఖర్చు తగ్గుతుంది. రాంనాథ్ కోవింద్ నేతృత్వంలో వేసిన కమిటీ దీనిపై అధ్యయనం చేసింది. టెక్నాలజీ పెరిగింది కాబట్టి... ఎన్నిక నిర్వహించడం ఇంకా సులువు అవుతుంది. ఒకే దేశం ఒకే ఎన్నికను అందరూ సమర్ధించడం ద్వారా దేశాభివృద్ధికి సహకారం అందించాలి' అని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.

## ప్రపంచం దృష్టంతా భారత్‌పైనే !

ప్రభుత్వ పదేళ్ల పదవీకాలంలో దేశం ఆకాంక్ష నుండి సాధనకు, నిరాశ నుండి అభివృద్ధికి ప్రయాణించిందని, ఆరోగ్య బీమా, వంట గ్యాస్ సిలిండర్లు, మరుగుదొడ్లు నిర్మించడం , పైపుల ద్వారా తాగునీటిని సరఫరా చేయడం వంటి భారీ సంక్షేమ కార్యక్రమాలను ఆయన ఉదహరించారు. "భారతదేశం ఇప్పుడు కలలు కనే దేశం మాత్రమే కాదు, లక్ష్యాలను సాధించే దేశం కూడా" అని ఆయన అన్నారు. ప్రపంచం దృష్టి భారతదేశంపై ఉందని ఆయన నొక్కి చెబుతూ, ఈ రోజు దేశం ఏమనుకుంటుందో తెలుసుకోవాలనుకుంటున్నట్లు అన్నారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి కొత్త డేటా ప్రకారం, గత 10 సంవత్సరాలలో %+ఇూ% రెట్టింపు అయిన ఏకైక ప్రధాన ఆర్థిక వ్యవస్థ భారతదేశం మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. అవినీతిని తగ్గించడం, సామర్థ్యం మరియు స్థానిక ఉత్పత్తులను పెంచడం మరియు వస్తువులు మరియు సేవల పన్నును ప్రవేశపెట్టడం ద్వారా పరోక్ష పన్నులను సరళీకరించడాన్ని ప్రధాని మోదీ తన ప్రభుత్వం ప్రముఖంగా ప్రస్తావించారు. దశాబ్ద కాలంలో భారతదేశ రక్షణ ఎగుమతులు 21 రెట్లు పెరిగాయని, దేశం ఇప్పుడు తయారీ కేంద్రంగా అభివృద్ధి చెందుతోందని ఆయన నొక్కి చెప్పారు. "భారతదేశం మొదట" అనేది దేశ విదేశాంగ విధానం యొక్క మంత్రంగా మారిందని ఆయన నొక్కి చెబుతూ, అది గతంలో "సమాన-దూరం" కొనసాగించాలనే ఆలోచనను అనుసరించేది, కానీ ఇప్పుడు అది "సమాన-సాన్నిహిత్యం"ని నమ్ముతుందని అన్నారు. ఈ వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించిన టీవీ 9 నెట్‌వర్క్‌ను ప్రధాని మోదీ ప్రశంసించారు. ఈ సభలో మై హోమ్ గ్రూప్ వైస్ ఛైర్మన్ జూపల్లి రాము రావు మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో జరిగిన ఆర్థిక పురోగతి ప్రయత్నాల గురించి వివరించారు. ప్రపంచ బ్యాంకు, ఐఎంఎఫ్ డేటా ప్రకారం రాబోయే రెండు ఆర్థిక సంవత్సరాల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందన్నారు. ప్రస్తుత ఆర్థిక మాంద్యం పరిస్థితుల్లో ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోందన్నారు. పీఎం గతి శక్తి, స్టార్టప్ ఇండియా, ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలు, తయారీ, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వంటి వాటిలో మార్పునకు దారితీస్తుయని చెప్పారు. డిజిటల్ ఇండియాలో చూపిస్తున్న చొరవ అభివృద్ధి చెందిన దేశాలకు కూడా ఆదర్శంగా మారుతోందని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందని కొనియాడారు. డిజిటల్ ఇండియా దార్శనికత దేశ ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునిచ్చిందని తెలిపారు. మోదీ నాయకత్వంలో భారతదేశం ఒక మార్గదర్శి పాత్రను పోషిస్తోందని, 1.45 బిలియన్ల భారతీయుల ఆకాంక్షలకు బలమైన దిశానిర్దేశం చేయడం, ప్రపంచ వృద్ధికి భారతదేశం ప్రధానంగా మారడం ద్వారా తాను ఎంతో ప్రేరణ పొందానని తెలిపారు.

## రికార్డులు సృష్టించేది.. బద్దలు కొట్టేది టీడీపీనే

ఎన్నో సంక్షోభాలు చూశామని, ఎన్ని కష్టాలు వచ్చినా ఎత్తిన జెండాను దించకుండా పార్టీకి కాపు కాసింది పసుపు సైన్యం అని అన్నారు. పార్టీ కోసం అనేక మంది ప్రాణాలు త్యాగం చేశారని.. వారే మన ధైర్యమన్నారు. పార్టీ కోసం కష్టపడిన పసుపు సైన్యానికి లోకేష్ హ్యాట్సాఫ్ తెలియజేశారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుడని ఎన్టీఆర్ అన్నారని... పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అదే స్ఫూర్తితో పనిచేస్తున్నామని తెలిపారు. దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్ అన్నారు. దేశానికి అభివృద్ధి అంటే ఏంటో చూపింది చంద్రబాబు అని చెప్పారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తెలిసేలా చేసింది అన్న ఎన్టీఆర్ అయితే తెలుగు వారిని ప్రపంచ పటంలో పెట్టింది పార్టీ అధినేత చంద్రబాబు అని వెల్లడించారు. రూ.2 కిలో బియ్యం, నిరుపేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, పెన్షన్ వంటి అనే సంక్షేమ కార్యక్రమాలను దేశానికి పరిచయం చేసింది టీడీపీ అని చెప్పుకొచ్చారు. యువకులను రాజకీయాలకు ప్రోత్సహించింది తెలుగుదేశం అని అన్నారు. పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసింది, బీసీలకు ఆర్థికంగా రాజకీయ స్వాతంత్ర్యం తీసుకువచ్చింది టీడీపీనే స్పష్టం చేశారు. జాతీయ రాజకీయాల్లో సైకిల్ ముద్రనే వేరన్నారు. కేంద్ర ప్రభుత్వాలను శాసించే అవకాశం వచ్చినప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసమే పనిచేశామన్నారు. ఏనాడూ స్వార్థంతో పదవులను ఆశించలేదన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇవ్వడంలో టీడీపీ కీలక పాత్ర వహించిందన్నారు. అంతే కాదు అబ్దుల్ కలాంను రాష్ట్రపతిని చేయాలని ప్రతిపాదించిన వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికాం, ఐటీ, డిజిటల్ పేమెంట్‌లో అనేక సంస్కరణలను తీసుకొచ్చామన్నారు. టీడీపీ జెండా పీకేస్తామన్న వారు ఇప్పుడు అడ్రస్ లేకుండా పోయారన్నారు. 2019 వరకు చూసిన రాజకీయాలు ఒకెత్తు అయితే.. 2019 నుంచి 2024 వరకు చూసిన రాజకీయాలు వేరన్నారు. అరాచక పాలనను ఎదుర్కొన్నామన్నారు. దేవాలయంగా భావించిన టీడీపీ కార్యాలయంపై దాడి చేశారన్నారు. క్లేమోరల్‌మైన్‌కే భయపడలేదని.. ఈ కామెడీ పీసులకు భయపడతామా అంటూ వ్యాఖ్యలు చేశారు. నలుగురు ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్ష హోదా ఉండదన్న వ్యక్తికి.. ఈ రోజు ప్రతిపక్ష హోదానే లేకుండా చేసిన ఘనత టీడీపీదన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిందన్నారు. కలిసికట్టుగా ఎనిమిది ఉమ్మడి జిల్లాల్లో వైసీపీకి సున్నా తీసుకొచ్చామన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూడా టీడీపీదే గెలుపన్నారు. ప్రజలు ప్రజాప్రభుత్వం రావాలని కోరుకున్నారన్నారు. పేదరికం లేని సమాజమే లక్ష్యమన్నారు. పెన్షన్‌ను పెంచామని, దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామన్నారు. వచ్చే పదిరోజుల్లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 117 హామీలు పూర్తి స్థాయిలో అమలు చేశామన్నారు. మే నెలలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవను అమలు చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఏ పార్టీకి దక్కని కార్యకర్తలు టీడీపీకే సొంతమన్నారు. ప్రాంతీయ పార్టీకి కేవలం 83 రోజుల్లో కోటి సభ్యత్వాలు అసాధ్యమైన రికార్డ్ అన్నారు. కార్యకర్తల కోసం ప్రమాద బీమాను 2 లక్షల నుంచి 5 లక్షలకు పెంచామన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం గడిచిన పదేళ్లలో సుమారు రూ.140 కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# టీడీపీకి దశ-దిశ ..!

### టీడీపీ అంటే.. చంద్రబాబు చంద్రబాబు అంటే.. టీడీపీ!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** అన్నగారి లేని లోటును.. నాటి పునాదులను మరింత బలోపేతం చేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. చంద్రబాబు విజన్.. పార్టీని బలమైన దిశగా ముందుకు సాగేలా చేసింది. ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారు ఎక్కడున్నా.. వారిలో సగం మంది టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారే ఉంటారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అలా తెలుగు వారితో మమేకమైన పార్టీ టీడీపీ. పార్టీ స్థాపించినప్పుడు ఆయన లేకపోవచ్చు.. అన్నగారి హయాంలో పార్టీ పరుగులు పెట్టి ఉండొచ్చు. కానీ, చంద్రబాబు రాకతో.. పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత.. పార్టీ సాధించిన ప్రతివిజయంలోనూ.. చంద్రబాబు అడుగులు చిరస్థాయి! నిజానికి అన్నగారు ఎన్టీఆర్.. ఇమేజ్‌తో పోల్చుకుంటే.. చంద్రబాబు ఇమేజ్ జీరో. అన్నగారికి సినీ రంగం ద్వారా సంక్రమించిన బలమైన ఇమేజ్ పార్టీని దశదిశలా వ్యాపింపజేసిందన్నది కూడా వాస్తవం. కానీ, ఎలాంటి ఇమేజ్ లేకపోయినా.. పార్టీ పగ్గాలు చేపట్టిన తర్వాత.. తనదైన విజన్‌తో ముందుకు సాగిన చంద్రబాబు.. అన్నగారి లేని లోటును.. నాటి పునాదులను మరింత బలోపేతం చేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. చంద్రబాబు విజన్.. పార్టీని బలమైన దిశగా ముందుకు సాగేలా చేసింది. భవిష్యత్తును ముందుగానే ఊహించిన చంద్రబాబు.. పార్టీని మరింత బలోపేతం చేయడంలో ముందుకు సాగారు. ఈ క్రమంలోనే మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీని మార్పుల దిశగా నడిపించారు. మూస విధానాలను పక్కన పెట్టి.. అందరికీ చేరువ అయ్యేలా చేశారు. సమస్య ఎక్కడ ఉంటే.. టీడీపీ అక్కడ వాలుతుందన్న నానుడిని నిజం చేశారు. టీడీపీ అంటే.. ఒకరి సొత్తు కాదు.. తెలుగు వారి అందరి ఆస్తి.. అన్న అన్న ఎన్టీ ఆర్ స్ఫూర్తిని నిజం చేసిన నాయకుడు చంద్రబాబు. ఒకప్పుడు జాతీయస్థాయిలో వెలుగొందాలని పార్టీ భావించలేదు. తెలుగువారికి మాత్రమే పరిమితం కావాలని ఆనాడు ఎన్టీఆర్.. ఇప్పుడున్న చంద్రబాబు కూడా తలపోశారు. కానీ, కాలానుగుణంగా.. జాతీయ స్థాయిలో కూడా పార్టీ అనేక రూపాల్లో అప్రతిహత సమున్నత స్థాయికి చేరుకునేలా చేయగలగడంలో ఎన్డీయే కూటమి ద్వారా పార్టీసౌరభాలను ఢిల్లీ వీధుల వరకు వెళ్లేలా చేసిన ఘనత చంద్రబాబు సొంతమనే చెప్పాలి. ఇది మా పార్టీ.. అని సామాన్యులు సైతం అనేలా చేయడంలో చంద్రబాబు చేసిన కృషి.. పార్టీకి దశ-దిశ కల్పించాయనడంలో ఎలాంటి



సందేహాలకు తావులేదన్నది వాస్తవం.

బాబు ఫోకస్ అదేనట...సూపర్ సిక్స్ కూడా ? సంస్కరణలను అమలు చేసి అయినా ఓల్డ్ ట్రెండ్ నుంచి రాష్ట్రాన్ని ముందుకు ఏపీ సీఎం చంద్రబాబు అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ ఉంది. అదే ఆయన డెవలపమెంట్ కి అంబాసిడర్. ఆయన అభివృద్ధి కాముకుడు. ఆయన 45 ఏళ్ళ వయసులో సీఎం అయ్యారు. ఆనాటి నుంచి ఆయన పంతం పట్టుదల అంతా టోటల్ చేంజ్ చేయాలని వ్యవస్థలో మార్పు తీసుకుని రావాలని. సంస్కరణలను అమలు చేసి అయినా ఓల్డ్ ట్రెండ్ నుంచి రాష్ట్రాన్ని ముందుకు తేవాలని. ఆ విషయంలో ఆయన 1995 నుంచి 2004 వరకూ అదే విధంగా వ్యవహరించారు. కాదేదీ ఉచితం అన్నది కూడా అప్పట్లో బాబు ఫిలాసఫీ. చేపలు పట్టడం నేర్పాలి కానీ జనాలకు రోజూ తెచ్చి ఆకలి తీర్చడం కాదు అన్నదే విధానం. అయితే జనాలలో ఉన్న పథకాల మీద ఆసక్తిని ప్రత్యర్థి పార్టీలు ఎప్పటికపుడు సొమ్ము చేసుకోవడంతో రాజకీయంగా ఇబ్బందిపడుతున్నామని గ్రహించే బాబు గేర్ మార్చారు. అలా ఆయన 2009లో ఆల్ ఫ్రీ అన్న నినాదం అందుకున్నారు అప్పటి రాజకీయ సమీకరణలు బట్టి అధికారం దక్కకపోయినా 90కి పైగా సీట్లు ఉమ్మడి ఏపీలో లభించాయి. ఇక విభజన ఏపీలో చూస్తే 2014లో పెద్ద ఎత్తున ఉచిత హామీలు ఇచ్చారు. ఆ విధంగా జనాలను కన్విన్స్ చేసి మరీ అధికారం అందుకున్నారు. అయితే ఈ టెర్మ్ లో బాబు ఉచిత హామీలలో వీలైనవి చేశారు. కానీ ఆయనకు 2019 ఎన్నికలు మాత్రం చేదు ఫలితాలు ఇచ్చాయి. ఇక 2024లో ఆయన సూపర్ సిక్స్ అని ముందుకు వచ్చారు. అయితే ఈసారి కూడా బాబు ఫోకస్ అమరావతి రాజధాని పరిపూర్తి మీద అలాగే పోలవరం ప్రాజెక్ట్ ని జాతికి అంకితం చేయడం మీద ఉంది అని అంటున్నారు. ఈ రెండు బాబు డ్రీమ్ ప్రాజెక్టులుగా మారిపోయాయి. వీటిని కనుక పూర్తి చేస్తే తాను చరిత్రలో నిలుస్తాను అన్నది బాబుకు ఉంది. అంతే కాదు ఏపీ కూడా శాశ్వతంగా అభివృద్ధి విషయంలో పరుగులు పెడుతుందని ఏపీకి ఎదురు ఉండదని బాబు విశ్వాసం. అపుడు ఏపీలో పేదలు కూడా ఉండరని అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయన్నదే ఆయన ఆలోచన. నిజానికి బాబు ఆలోచనలు కరెక్ట్. కానీ ఏపీలో చూస్తే సూపర్ సిక్స్ మీద రూరల్ సెక్టార్ జనాలు కోటి ఆశలు పెట్టుకున్నారు. వారికి కావాల్సింది చేతిలో నగదు పడడం. జగన్ వారికి అలా అలవాటు చేశారు. ఏపీలో తరచూ పండుగలు వస్తాయి. ప్రతీ పండుగ ముందు నగదు చేతిలో ఆడితే తమకు తిరుగు ఉండదని వారి భావన. అయితే అభివృద్ధి చేయడానికి ఎంతో సమయం పడుతుంది. అలాగే వాటి ఫలితాలు కూడా వెంటనే రావు. ఈ రోజున హైదరాబాద్ ఎంతో మందికి ఆశ్రయం ఇస్తోంది అంటే ఆనాటి నుంచి చేసుకుంటూ వచ్చిన అభివృద్ధి. మరి ఏదో నాటికి ఏపీ కూడా ఆ విధంగా మారాలన్నది బాబు ఆలోచన. అయితే రాజకీయ అనివార్యతల వల్లనే ఆయన కూడా ఉచితాల విషయంలో కాస్తా తగ్గుతున్నారు అని అంటున్నారు. అనుత్పాదక రంగాల మీద అప్పులు తెచ్చి ఎంత పెట్టినా అది ఏపీకి వడ్డీలనే మిగులుస్తుంది తప్ప మరేమీ ఉండదని బాబు మార్క్ ఆలోచనలు అని చెబుతారు. శాశ్వతమైన అభివృద్ధి కోసం అప్పులు చేసినా తప్పు లేదని అంటారు. %ూశ్రీంశీ =ము౦% - ఏప్రిల్ లో సినిమాల జాతర.. ఏకంగా 23 మూవీస్ రిలీజ్! దీంతోనే ఇపుడు కూటమికి రాజకీయంగా కొంత ఇబ్బంది వచ్చే చాన్స్ ఉంది అని అంటున్నారు. ప్రజలు కూడా అభివృద్ధి విషయంలో ఓటేయాల్సి ఉంటుంది. కానీ పథకాల మీద ఉచితాల మీద మోజు పెంచుకుంటే అప్పుల కుప్పగా ఏపీ మారడం తప్ప ఉపయోగం లేదని మేధావులు అంటున్నారు. బాబు చేస్తున్న కార్యక్రమాలకు మేధావుల నుంచి ప్రగతి కాముకుల నుంచి మద్దతు దక్కుతోంది. సమయంలో పథకాల లబ్దిదారులలో మాత్రం సూపర్ సిక్స్ హామీల విషయంలో అసంతృప్తి ఉంది అని అంటున్నారు. మరి అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండూ పూర్తి స్థాయిలో చేయాలి అంటే అప్పులు ఇబ్బడి ముబ్బడిగా చేయాలి. ఒక దశలో వడ్డీలకే ఏపీ బడ్జెట్ కూడా సరిపోని పరిస్థితి వస్తుంది అని అంటున్నారు. మరి ఈ చిక్కుముడులను ఎలా విప్పుకుని ముందుకు సాగుతారో చూడాలని అంటున్నారు.

## మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్?

తిరిగి రాజకీయాల్లో యాక్టివ్ అవ్వాలని డిసైడ్ అయినట్లు ప్రచారం జరుగుతోంది. ఫిబ్రవరిలో అరెస్టు కావడానికి కొద్ది రోజుల ముందు తాను రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు పోసాని ప్రకటించారు. వివిధ కేసుల్లో కూటమి ప్రభుత్వం అరెస్టు చేస్తుందనే ఆందోళన, రాజకీయాలకు దూరంగా ఉంటానని చెబితే కేసులు నమోదు చేయకుండా వదిలేస్తారనే ఆలోచనతోనే ఆయన పాలిటిక్స్ కు గుడ్ బై చెప్పారని అప్పట్లో ప్రచారం జరిగింది. అయితే పోసాని రాజకీయాలకు విరామం ప్రకటించినా, ఏపీ ప్రభుత్వం మాత్రం ఆయనను తేలికగా విడిచిపెట్టలేదు. రాష్ట్రవ్యాప్తంగా నమోదైన 17 కేసుల్లో వరుసగా అరెస్టు చేయించింది. ఈ కేసుల్లో బెయిల్ పై ఈజీగా బయటకు రాకుండా సీఐడీని రంగంలోకి దింపింది. దీంతో సుమారు 24 రోజుల పాటు పోసాని జైలు జీవితం గడపాల్సివచ్చింది. ఇక బెయిల్ పై విడుదలైన తర్వాత ఆయన ఎటువంటి రాజకీయ ప్రకటనలు చేయలేదు. బెయిల్ ఆంక్షల నేపథ్యంలో విడుదలైన తర్వాత ఆయన ఎటువంటి ప్రకటనలు చేయకుండా మౌనాన్ని ఆశ్రయించారు. అయితే ప్రస్తుతం సుదీర్ఘ కాలంపాటు కోర్టులో పోరాడాల్సివున్నందున తనకు రాజకీయ అండ ఉండాలని పోసాని భావిస్తున్నారట. ఆరోగ్యం సరిగా లేకపోవడం, స్థానికంగా లేకపోవడం వల్ల కూడా పోసాని పునరాలోచనకు కారణంగా చెబుతున్నారు. తాను ఒంటరిగా ఉంటే మరిన్ని కష్టాలు పడాల్సివస్తుందన్న భావనతో తిరిగి వైసీపీలో మునుపటిలా యాక్టివ్ గా ఉండాలని పోసాని భావిస్తున్నారట. దీనిపై తన సన్నిహితులతో చర్చిస్తున్నట్లు చెబుతున్నారు.

## 43 ఏళ్ళ టీడీపీ ప్రస్థానం

సభ్యులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నేతలు పాల్గొంటారు. రాష్ట్రవ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవాలను నిర్వహించాలని, ఎన్టీఆర్ విజయ ప్రస్థానం, సీఎంగా చంద్రబాబు సాధించిన విజయాలకు సంబంధించిన వీడియోలను జిల్లా వ్యాప్తంగా ప్రదర్శించాలని ఆదేశించింది. సుదీర్ఘ కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ పుట్టింది. రాష్ట్ర విభజన అనంతరం తెలుగు ప్రజలకు ఏకైక ఆశాదీపం తెలుగుదేశం పార్టీ.. పార్టీ ఆవిర్భావం తర్వాత 10 సార్లు ఎన్నికలు జరుగగా 6 సార్లు అధికారంలో... 4 సార్లు ప్రతిపక్షంలో తెలుగుదేశం పార్టీ ఉంది.

**ఆవిర్భవించిన 9 నెలల్లోనే అధికారం :** తెలుగుదేశం పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే అంటే 1983 జనవరిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో అద్భుతమైన విజయంతో ఎవరూ చెరపలేని రికార్డును సృష్టించింది. ఎన్టీఆర్ నాయకత్వంలో టీడీపీ 294 సీట్లలో 202 గెలుచుకుంది. ఈ విజయం భారత రాజకీయాల్లోనే పెను సంచలనం సృష్టించింది. స్వతంత్ర భారత చరిత్రలో తొలగించిన ముఖ్యమంత్రి తిరిగి సీఎం కావడం ఎన్టీఆర్ ఒక్కరికే సాధ్యమైంది. 1984 ఆగస్టు సంక్షోభంలో పదవిని కోల్పోయిన ఆయన.. తిరిగి నెలరోజులకే సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు.

**అనేక పథకాలు :** ఎన్టీఆర్ పాలనలో రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిహక్కు, కరణాలు, మునసబు, పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేయడం వంటి సంక్షేమ పథకాలు, విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లను తొలిగా ప్రారంభించింది టీడీపీయే. ఎన్టీఆర్ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 20 శాతం, మహిళలకు 9 శాతం రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనతా టీడీపీ సొంతం. మైనారిటీల అభివృద్ధికి ప్రత్యేకంగా మైనారిటీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ఆలోచనా ఈ పార్టీదే. 1985లో ఆ కార్పొరేషన్‌ను స్థాపించారు.

**నవ్యాంధ్ర నిర్మాణానికి శ్రీకారం :** తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, హైదరాబాద్‌లో పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ, విజయవాడలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం.. ఇవన్నీ టీడీపీ హయాంలో పురుడుపోసుకున్నవే. తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తులకు వసతుల కల్పన కూడా ఎన్టీఆర్ నుంచే ప్రారంభమైంది. 1985 ఏప్రిల్ 6న తిరుమలలో నిత్యాన్నదాన పథకం ప్రారంభించడం చరిత్ర సృష్టించింది. మరిన్ని మెరుగులతో నేటికీ అప్రతిహతంగా సాగుతోంది. కాగా రాష్ట్ర విభజన అనంతరం అప్పుల ఊబిలో కూరుకుపోయి.. రాజధాని లేకుండా మిగిలిన రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా చేసి.. నవ్యాంధ్ర నిర్మాణానికి నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారు.

**ఆ రెండు చేయని చంద్రబాబు :** మరో రెండు విషయాల్లో ఉగాది నుంచి అమలు అవుతాయని చూసిన వారు నిరాశ చెందుతున్నారు. ఏపీలో ఉగాది ఉత్సవాలను ప్రభుత్వం పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం పక్కనే ఉగాది ఉత్సవాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గేమ్ ఛేంజర్ గా చెబుతున్న పీ4 పథకం ఉగాది నుంచే అమలు చేయనుంది. సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న పది శాతం మంది అట్టడుగు వర్గాల్లో 20 శాతం మందిని దత్తత తీసుకోవాలనేది ఈ స్కీం ఉద్దేశం. ప్రభుత్వానికి పెద్దగా ఖర్చు కాకుండా, సీఎస్ఆర్ నిధుల నుంచి పేదల ఆర్థిక పురోగతికి ఆసరాగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం. అయితే ఈ పథకం ఎంతవరకు సక్సెస్ అవుతుందని ఉత్కంఠ రేపుతుండగా, మరో రెండు విషయాల్లో ఉగాది నుంచి అమలు అవుతాయని చూసిన వారు నిరాశ చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాడానికి ప్రధాన కారణమైన సూపర్ సిక్స్ హామీల్లో అత్యంత కీలకమైనది మహిళలకు ఉచిత ప్రయాణం. ఈ ఉగాది నుంచే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వస్తుందని సంక్రాంతికి ముందు ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. కానీ, ఈ ఉగాది సంబరాల్లో ఈ పథకం ఊసే వినిపించడం లేదని అంటున్నారు. ఇప్పటికే ఢిల్లీ, తెలంగాణ, కర్ణాటక, పంజాబ్ వంటి రాష్ట్రాల్లో అమలు అవుతున్న ఈ పథకంపై ఏపీ అధికారులు అధ్యయనం చేశారు. రాష్ట్రంలో ఏ విధంగా అమలు చేస్తే ఫలితాలు ఉంటాయనేది నివేదిక ఇచ్చారు. ఈ నివేదిక సమర్పించి చాలా కాలమవుతున్న ప్రభుత్వం మాత్రం ఉచిత ప్రయాణంపై పెదవి విప్పలేదని విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. తెలుగు వారి నూతన ఏడాది ఉగాది సందర్భంగా కొత్త కార్యక్రమాలు చేయడం ఆచారంగా వస్తుంది. కూటమి ప్రభుత్వం కూడా ఉగాది పర్వదినాన్ని బాగా సెలబ్రేట్ చేస్తుందని ప్రజలు ఆశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాధాన్యమిస్తున్న పీ4 స్కీమ్ ఇందుకోసమే ప్రారంభిస్తున్నారు. అయితే చంద్రబాబు నాలుగో సారి సీఎం అవ్వడానికి తారకమంత్రంగా పనిచేసిన మహిళలకు ఇచ్చిన హామీని నెరవేర్చకపోవడంపై నిరాశ వ్యక్తమవుతోందని అంటున్నారు. ఇక కూటమి అధికారంలోకి రాడానికి ప్రధాన పాత్ర పోషించిన జనసేన విషయంలోనూ ఉగాదికి అమలు చేస్తామన్న ఓ హామీ నెరవేరలేదని చర్చ జరుగుతోంది. జనసేన నుంచి ప్రస్తుతం 21 మంది ఎమ్మెల్యేలు ఉండగా, ముగ్గురు మంత్రులుగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక అధికారంలోకి వచ్చాక జనసేనకు రెండు ఎమ్మెల్సీలు ఇచ్చారు. జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే నాగబాబును మంత్రిగా తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా ప్రకటించారు. సంక్రాంతికి ముందే ఈ ప్రకటన చేసినా, అప్పట్లో నాగబాబు చట్టసభలో సభ్యుడు కాకపోవడంతో ఇంతవరకు పెండింగు పెట్టారు. ఇప్పుడు ఆయన ఎమ్మెల్సీ అవ్వడంతో మంత్రి పదవికి లైన్ క్లియర్ అయినట్లేనని భావించారు. ఈ ఉగాదికి మంచి ముమూర్తం ఉందని మంత్రివర్గాన్ని విస్తరించి నాగబాబును మంత్రిని చేస్తారని అంతా అనుకున్నారు. జనసేన శ్రేణులు సైతం సంబరాలుకు సిద్ధమని సంకేతాలిచ్చాయి. అయితే ఉగాదికి మంత్రివర్గం విస్తరించే చాన్స్ లేకపోవడంతో జనసైనికులు కూడా నిరాశలో మునిగిపోయారు. ఇలా రెండు కీలక విషయాలు ఉగాదికి ఆనందం పంచుతాయని ఆశించగా, అవి నెరవేరలేదని టాక్ వినిపిస్తోంది.

## రగులుతున్న పిఠాపురం వర్మ

సీటు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన వెంటే తొలి విడతలోనే ఎమ్మెల్సీ స్థానం ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఆ హామీ అమలు కాలేదు. పవన్ గెలిచారు.. డిప్యూటీ సీఎం అయ్యారు. పవన్ సోదరుడు నాగబాబు సైతం ఎమ్మెల్సీ అయ్యారు.. త్వరలో మంత్రి కాబోతున్నారు. అదే తూర్పు గోదావరి జిల్లాకు చెంది న బీజేపీ నేత సోము వీర్రాజు సైతం ఎమ్మెల్సీ అయ్యారు. అయినా.. వర్మకు మాత్రం ఎమ్మెల్సీ గా అవకాశం రాలేదు.. ఎలాంటి పదవి దక్కలేదు. తాజాగా పిఠాపురంలో జనసేన సభలో నాగబాబు చేసిన వ్యాఖ్యలతో ఒక్క సారిగా వర్మకు నియోజకవర్గంలో మద్దతు పెరిగింది. మారుతున్న లెక్కలు పిఠాపురంలో జరుగుతున్న పరిణామాలతో డిప్యూటీ సీఎం పవన్ అలర్ట్ అయ్యారు. నియోజకవర్గం పైన స్పెషల్ ఫోకస్ పెట్టారు. నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతలతో పాటుగా డెవలప్ మెంట్ కార్యక్రమాల పైన తన కార్యాలయ సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు ఇచ్చారు. అయితే, అసలు వర్మకు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అవుతున్నా పదవి ఎందుకు రాలేదు. ఇప్పటికీ నియోజకవర్గం లో టీడీపీ - జనసేన మధ్య సంధాన కర్త పాత్రకే వర్మ పరిమితం అయ్యారు. వర్మ కు పదవి ఇస్తే పవన్ నియోజకవర్గంలో మరో పవర్ సెంటర్ అవుతుందనే కారణంతోనే దక్కటం లేదా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. వర్మ మాత్రం తాను చంద్రబాబు నాయకత్వంలోనే పని చేస్తానని.. నియోజకవర్గానికి సేవ చేయటమే తనకు అసలైన పదవి అని చెబుతున్నారు. వర్మ పోటీ చేయాలంటూ ఇటు వర్మ మద్దతు దారులు.. జనసేన వర్గీయుల మధ్య నియోజకవర్గంలో గ్యాప్ పెరుగుతోంది. తాజాగా గొల్లప్రోలు మండలంలో రెండు పార్టీల కేడర్ మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. అయితే, పవన్ తాను పిఠాపురం నుంచి పోటీ చేస్తానని ప్రకటించిన రోజున వర్మ మద్దతు దారులు టీడీపీ అధినేత చంద్రబాబు, లోకేష్ ను ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యలే ఇప్పటి వరకు పదవి రాక పోవటానికి కారణమనే చర్చ పార్టీలో ఉంది. ఇక, ఇప్పుడు తాజా రాజకీయ సమీకరణాల వేళ స్థానిక మహిళలు వర్మను వచ్చే ఎన్నికల్లో పోటీ చేయాలని కోరిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వర్మ 2014లోనూ ఇదే నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు. ఇక, ఇప్పుడు వర్మకు నియోజకవర్గంలో పెరుగుతున్న మద్దతు.. తాజా పరిణామాలతో పిఠాపురం రాజకీయం ఆసక్తిని పెంచుతోంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం
మార్చి/30/2025




www.viswamvoice.com

# అంజలికి న్యాయం జరిగే దాకా పోరాటం ఆగదు

- అంజలి ఘటనను తప్పుదారి పట్టించే యత్నం - ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తోంది
- కూటమి ప్రభుత్వంలో పెరిగిపోయిన విచ్చలవిడితనం - ఇసుక, మద్యం దందాలు.. మరోపక్క భూ కబ్జాలు - మాజీ ఎంపీ భరత్ రామ్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఫార్మా కాలేజీ స్టూడెంట్ అంజలి ఆత్మహత్యా యత్నం ఘటనను పక్కదారి పట్టించే ప్రయత్నం జరుగుతోందని పార్లమెంట్ మాజీ సభ్యులు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆరోపించారు.ఈ వ్యవహారంలో ప్రభుత్వ వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై వేధింపులు మానభంగాలు జరుగుతున్నాయని, అయినా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో విచ్చలవిడితనం పెరిగిపోయింద న్నారు.స్థానిక మోరంపూడి రోడ్డులోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో మాజీ ఎంపీ భరత్ రామ్ శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ గడచిన నాలుగైదు రోజులుగా రాజమండ్రి అట్టుడికి పోతుందన్నారు.రాజమండ్రి లో వరుసగా దారుణమైన ఘటనలు విచ్చలవిడిగా జరుగుతున్నాయ న్నారు.ప్రభుత్వం ఏం చేస్తుందని భరత్ ప్రశ్నించారు ఒక పక్క పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కేసులో మంత్రి లోకేష్ బాధ్యత రహితంగా ట్విట్ చేయటం దారుణమని భరత్ పేర్కొన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ బయటకు రాకుండానే యాక్సిడెంట్ అని ఎలా నిర్ధారించారని, ఇది బాధ్యతా రాహిత్యం కాదా అని భరత్ ప్రశ్నించారు. ఇది హత్య అని క్రైస్తవ సంఘాలు ఘోషిస్తున్నాయన్నారు. ఇక ఫార్మసిస్ట్ అంజలి తన ఆత్మహత్య యత్నానికి పాల్పడే ముందు పూర్తి వివరాలు సూసైడ్ నోట్లో వెల్లడించిందని, నిందితుడుగా పేర్కొనే కిమ్స్ ఎంజిఎం దీపక్ ట్రాక్ రికార్డు కూడా చాలా చెడుగానే ఉందని భరత్ అన్నారు. ఈనెల 23న రాత్రి 11 గంటలకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, అయితే ఎఫ్ఐఆర్ డేట్ ను ఎందుకు మార్చారని ఆయన ప్రశ్నించారు. అందుకే . ఇది అనేక అనుమానాలు తావిస్తోందన్నారు. పైగా హాస్పిటల్ మేనేజ్మెంట్ను ఎందుకు ఎఫ్ ఐ ఆర్ లో చేర్చలేదని భరత్ ప్రశ్నించారు. అమ్మాయి ఏ ఇంజక్షన్ తీసుకుందో ఆ విషయాన్ని తల్లిదండ్రులకు మూడో రోజున తెలిపారని ఆయన వాపోయారు. అమ్మాయిని దీపక్ కొట్టిన ఫోటోలు కూడా కూడా ఉన్నాయని , న్యాయం జరక్కపోతే త్వరలో



అవి కూడా బయట పెడతామని అన్నారు. తన అవయవాలు దానం చేయాలని, తాను మళ్ళీ పుట్టాలనుకోవడం లేదని సూసైడ్ నోట్ లో బాధితురాలు రాసిందంటే, అంజలి ఎంతగా మానసికంగా నలిగిపోయిందో అర్థం చేసుకోవచ్చన్నారు. సూసైడ్ నోట్ ని దీపక్ తారుమారు చేసే ప్రయత్నం చేశాడని ఆయన ఆరోపించారు. సూసైడ్ నోట్ దొరికిన తర్వాతే దీపక్ పరారయ్యాడని భరత్ పేర్కొన్నారు. ఆసుపత్రిలో సిసి ఫుటేజ్ పూర్తిగా బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేసారు.అతని మామ రాజమండ్రిలో క్రియాశీలక నాయకుడని, అధికార పార్టీకి చెందినవారు కనుక ఈ అంశాన్ని తారుమారు చేసే ప్రయత్నం జరుగుతోందని భరత్ అనుమానం వ్యక్తంచేసారు. దీపక్ ని అరెస్టు చేసి ,ఇంటరెగేషన్ లో ఏమి చేసారో అంజలి తల్లిదండ్రులకు తెలియపరచాలన్నారు. ఈ వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే కూడా అనేక అబద్ధాలు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ వ్యవహారంలో రాజకీయాలకు తావులేదని, అంజలి కి జరిగిన అన్యాయాన్ని వెలుగులోకి తేవాలని, తద్వారా ఆమె కుటుంబానికి న్యాయం జరగాలన్నదే తమ ఉద్దేశ్యమని భరత్ స్పష్టం చేసారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, న్యాయం జరిగే వరకు పోరాడతామని ఆయన స్పష్టం చేసారు. బాధితురాలు తండ్రి మాట్లాడుతూ పాపను వికాస్ ఫార్మసీ కాలేజీలో చదివిస్తున్నామని, ఏం జరిగిందో తెలియదు ఈనెల 23న పాప పడిపోయిందని ఫోన్ చేశారని, రెండు రోజుల తర్వాత గాని పూర్తి విషయాలు తెలియలేదని ఆవేదన చెందారు. మా పాపకు వచ్చిన పరిస్థితి ఎవరికీ రాకూడదన్నారు. విచ్చల విడిగా మద్యం, ఇసుక దోపిడీ, భూ కబ్జాలు రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా ఘోరాలు, అకృత్యాలు జరుగుతు న్నాయని భరత్ ఆరోపించారు. వీటన్నింటికీ కారణం రాజమండ్రిలో విచ్చలవిడిగా వైన్ షాపులు పర్మిట్ రూములు పెట్టి తాగించడమేనని అన్నారు. వైన్ షాపులు పక్కనే పర్మిట్ రూములు పెట్టి అమ్మకాలు చేస్తున్నారని భరత్ క్లిప్పింగ్స్ చూపిస్తూ విమర్శించారు. అసలు ఇలా పర్మిట్ రూములు పెట్టుకోవటానికి ఎవరు వీరికి అధికారం ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. రాజమహేంద్రవరానికి ఇలాంటి ఎమ్మెల్యేను ఎన్నుకున్నామా అని




ప్రజలు విస్తుపోతున్నారని భరత్ పేర్కొన్నారు. ఇక గోదావరి నదిని ఇష్టారీతిన తవ్వి ఇసుక తోడేస్తున్నారని, గోదావరి నదికి గర్భశోకం కలిగిస్తున్నారని భరత్ ధ్వజమెత్తారు. దీనిపై అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. అలాగే రాజమండ్రిలో భూమాఫియా కబ్జాలు చేస్తోందని, ఇటీవల కబ్జాలు పెరిగిపోతున్నాయని, తాజాగా హోండా షోరూం సమీపంలో ఉన్న 1300 గజాల ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి ఫెన్సింగ్ వేశారని ఆయన ఆరోపించారు. పేకాట క్లబ్బులు నడుస్తున్నాయని ఆయన ఆరోపించారు. జిల్లా కలెక్టర్‌కి వినతి మద్యం, ఇసుక, భూ కబ్జాలు,అంజలి ఘటన తదితర అంశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని మాజీ ఎంపీ భరత్ రామ్ కోరారు. ఈమేరకు వినతి పత్రం సమర్పించారు.

## పురుషోత్తపట్నంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

- నేర నిరోధన , పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర ప్రత్యేకం
- బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కేసులు పెడతాం
- సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ , కార్యదర్శి నాగేశ్వరరావు







**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** నేర నిరోధన, పరిశోధనలో సీసీ కెమెరాల పాత్ర ప్రత్యేకమని పురుషోతపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, కార్యదర్శి పూసం నాగేశ్వరరావు అన్నారు. పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని ముఖ్య కూడళ్లలో సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ ఆధ్వర్యంలో శనివారం సిసి కెమెరాలు ఏర్పాటు చేసి ప్రారంభించారు. పురుషోత్తపట్నం ఆంధ్రా - తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో అసాంఘిక కార్యకలాపాలు నిరోధించే ఉద్దేశ్యంతో సర్వేలెన్స్ కెమెరాలు అమర్చడం జరిగిందని సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ మీడియాకు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై , బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసే వారిపై క్రిమినల్ కేసులు పెడతామని పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు హెచ్చరించారు. సీసీ కెమెరాలు శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి, నేరాలకు అడ్డుకట్టవేయడానికి దోహదపడపడతాయని ఆయన తెలిపారు. సీసీకెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు , నేరాలు చేయడానికి దొంగలు భయపడతారని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ , యువత చెడు వ్యసనాలకు గురికాకుండా ఉపయోగపడే అవకాశాలు ఉన్నాయన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## మాలమహానాడు నాయకుల చేతుల మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కరపత్రాలు విడుదల

**ఎటపాక / భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏప్రిల్ 14న జరగబోయే డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను శనివారం స్థానిక ఆదర్శ నగర్ కాలనీలో మాలమహనాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాలమహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తూ సుమారు 5 వందల మందికి అన్నదానం చేస్తున్నామని, ఈ ఏడాది కూడా అంబేద్కర్ సెంటర్ లో ఏప్రిల్ 14న జరగబోయే అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని



విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాడి జయ, తుమ్మల రాణి, దాసరి సామ్రాజ్యం, బట్టు లక్ష్మీకాంతం, దేగల వెంకటమ్మ , దాసరి వెంకన్న, దేగల ఏడుకొండలు, అల్లాడి వెంకటేశ్వర్లు, దేగల వాసు, తుమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ కార్యకర్తలను సన్మానించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట నియోజకవర్గ, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ సీనియర్ కార్యకర్తలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దుశ్శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కొత్తపేట మండలం అవిడి గ్రామానికి చెందిన తోరం త్రిమూర్తులు పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా ఉంటూ పార్టీని ముందుండి నడిపించారని పార్టీని పటిష్టం చేయడంలో నాలుగు దశాబ్దాలుగా తన వంతు పాత్ర పోషించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామానికి చెందిన గొలకోటి సుబ్బారావు ఆది నుంచీ తెలుగుదేశం పార్టీలో చురుకైన నేతగా గుర్తింపు పొందారని కొత్తపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేశారని చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన వీరిలో ఆత్రేయపురం మండలం రాజవరం గ్రామానికి చెందిన మజ్జి సూరిబాబు గత మూడు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలందించారని, ముఖ్యంగా వైద్యానికి సంబంధించి ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ వారి ఆరోగ్య పరిరక్షణకు పాటుపడ్డారని ఎమ్మెల్యే తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డపునేని త్రినాథ్ ఆత్రేయపురం మండలం కట్టుంగ గ్రామ సర్పంచ్ గా పని చేసి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పట్ల నిబద్ధతతో పనిచేస్తున్నారని అన్నారు.ఆలమూరు గ్రామంలో పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాల్గొని పార్టీకి ఎన్నో సేవలు అందించిన కుడుపూడి చిన్న పాపారావు ఎన్నో సేవలు అందించారన్నారు. రావులపాలెం మండలం దేవరపల్లి గ్రామానికి చెందిన యార్లగడ్డ చిన్న తెలుగుదేశం పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమంలో పాలుపంచుకున్నారని పార్టీకి సేవలు అందిస్తున్నారని తెలిపారు. రావులపాలెం మండలం పొడగట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మేటి రాఘవులు పార్టీ కార్యక్రమాలలో ముందుండేవారని చెప్పారు. అల్లూరి పెద కృష్ణంరాజు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి సోదరుడు సత్తిరాజు తో కలిసి పొడగట్లపల్లి గ్రామంలో పార్టీకి అంకితభావంతో పని చేశారుని నియోజకవర్గంలో ఏ కార్యక్రమం చేపట్టిన చురుగ్గా పాల్గొని ఇప్పటికీ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. పార్టీకి సేవలు అందించిన వీరిని సన్మానించుకోవడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే సత్యానంద రావు తెలిపారు.




## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన పార్టీ టిడిపి

- ఎటపాకలో ఘనంగా టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం - టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ నేతృత్వంలో
- కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన నాయకులు , కార్యకర్తలు


**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** 43 వసంతాలు పూర్తి చేసుకున్న తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎటపాక మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండా ఎగురవేసి తెలుగు తమ్ముళ్ళు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులు , కార్యకర్తలను గుర్తిస్తూ నాయకులు మువ్వా శ్రీనివాస్ శాలువాలతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందన్నారు. నేటికి 43 సంవత్సరాలు పూర్తి చేసుకుని ప్రజల గుండెల్లో తెలుగుదేశం పార్టీ చిరస్థాయిగా నిలిచిందన్నారు. ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలతో సినీ రంగం ఒక భాగమైతే , పరిపాలన ప్రజలందర్నీ ఎంతగానో ఆకట్టుకుందన్నారు. మండల వ్యవస్థలను ఏర్పాటు చేయడంలోనూ , మహిళలకి రిజర్వేషన్ ఆస్తిహక్కులో వాటా కల్పించుటలో , ప్రజల వద్దకే పరిపాలనా ఇలా ఎన్నో కార్యక్రమాలు తీసుకువచ్చి నేటి రాజకీయ పార్టీలకు ఎన్టీఆర్ ఆదర్శంగా నిలిచారన్నారు. అలాంటి యుగ పురుషుడుకి నివాళులర్పించే అవకాశం దక్కడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. 33 శాతం రిజర్వేషన్ పేదవాళ్లకు ఇల్లు , రెండు రూపాయల కిలో బియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎన్టీఆర్ పేదవాళ్లకు అండగా నిలిచారన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు ప్రజల్లోకి వెళ్లేందుకు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేటి నాయకులు డబ్బు సంపాదించి ఆ డబ్బుతో ప్రజల్లోకి వెళ్లాలనుకోవడం సరికాదన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వ




హయాంలో అన్న ఎన్టీఆర్ స్ఫూర్తిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నియోజకవర్గ ప్రజలంతా కలిసి సంక్షేమ పథకాలను , అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ గ్రామాన ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసింది టిడిపి పార్టీయేనని ప్రజలు తెలుసుకోవాలన్నారు. సవాళ్లను అధిగమిస్తూ రాజకీయ పార్టీల ఎత్తుగడలను తిప్పికొడుతూ ప్రజల సమస్యలే ఎజెండాగా సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా భావించే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎటపాక మండల అధ్యక్షుడు పుట్టి రమేష్ బాబు , సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు , మాజీ జడ్పిటిసి గోడేటి రవికుమార్ , ఎంపీటీసీ పాయం దేవి , పసుపులేటి రాంబాబు , అనుగోజు మురళి , పెద్దినేని వెంకటేశ్వర్లు , మువ్వా రాము , గోసుల వీర్రాజు , ఆది సత్యనారాయణ , వార్డ్ మెంబర్లు పెద్దినేని వరలక్ష్మి , దాడి రాజేశ్వరి , దాడి రమాదేవి , దాడి రమేష్ , మువ్వ సందీప్ , బంటు వెంకన్న , కోడి కాంతారావు , సోయం సుకోరాం , దేగల శ్రీరామ్మూర్తి , సజ్జ దారాబాబు , కన్నాయిగూడెం మాజీ సర్పంచ్ బండారు భద్రరావు , సత్యనారాయణ , రమేష్ , చేకూరి (కొండ) వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ వియోగంతో వున్న వై.వి.సుబ్బారెడ్డిని పరామర్శించిన మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** మాతృ వియోగంతో బాధపడుతున్న రాజ్యసభ సభ్యులు, మాజీ టి టి డి చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని ఒంగోలు లోని ఆయన స్వగృహం వద్ద కలిసి పరామర్శించిన కొత్తపేట మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి మరియు మాజీ మంత్రివర్యులు పేర్ని వెంకటరామయ్య (నాని) తదితరులు.




ఆదివారం 30/మార్చి/2025
www.viswamvoice.com
ఎడిటోరియల్
విశ్వవాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

# ఎడిటర్ వాయిస్

## స్ఫూర్తిదాయకం

కేరళలోని వయనాడ్ జిల్లాలో గతేడాది కొండ చరియలు విరిగిపడి భారీ విపత్తు బారినపడ్డ బాధితులను ఆదుకునేందుకు కేరళ రాష్ట్ర ప్రభుత్వం టౌన్‌షిప్ నిర్మాణం చేపట్టడం బహు ప్రశంసనీయం. గతేడాది జులై 30న మండక్కై, చూరాల్‌మల సహా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గల్లంతయ్యారు. ఈ విలయానికి 402 కుటుంబాలు సర్వస్వం కోల్పోయాయి. ఇళ్లు నిర్మించాలని కోరిన 242 కుటుంబాల్లో% 175 కుటుంబాలకు తొలి దశగా కాల్పెట్టలోని ఎల్‌స్టన్ ఎస్టేట్‌లో ప్రభుత్వం నిర్మించనున్న టౌన్‌షిప్‌నకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ గురువారం శంకుస్థాపన చేశారు. రెండో దశలో మరో 70 మంది లబ్ధిదారులకు ఇళ్లను లేదా పరిహారాన్ని, మిగిలిన వారు కోరుకున్న విధంగా ఆర్థిక సాయాన్ని అందిస్తారు. ఒక్కో ప్లాటుకు ఏడు సెంట్లు చొప్పున వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంతో రెండు పడక గదులు, అటాచ్డ్ బాత్ రూం, లివింగ్ రూమ్, డైనింగ్ ఏరియా, వర్క్ ఏరియా, సిట్ అవుట్, స్టడీ రూమ్‌తో నిర్మించనున్నారు. ఒక్కో ఇంటి నిర్మాణ వ్యయం సుమారు రూ.20 లక్షలు కావచ్చునని అంచనా! కేంద్రం ఆదుకోకపోయినా ప్రజలంతా ఐక్యంగా మానవతతో అందిస్తున్న సహాయ, సహకారాలే పునరావాస చర్యలను కొనసాగించడంలో తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయని విజయన్ తెలిపారు. నిరుపేదలు మొదలు సంపన్న వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని, చిన్నారులు సైతం తాము దాచుకున్న చిన్నచిన్న మొత్తాలను విపత్తు బాధితుల సహాయార్థం అందించి గొప్ప మానవత్వాన్ని ప్రదర్శించారని వివరించడం ద్వారా విపత్తు సమయంలోనూ, తదనంతరమూ బాధితులను ఆదుకోవడంలో ప్రజల పాత్రను విజయన్ విశదపరిచారు. మహా విపత్తులో బాధితుల కోసం పెద్ద ఎత్తున కొనసాగుతున్న పునరావాస పనులు కేరళ ప్రజల ఐక్యతకు గొప్ప ఉదాహరణ అని, ప్రజా చైతన్య స్ఫూర్తిని ఏ ప్రకృతి విపత్తూ ఓడించజాలదన్న పినరయి మాటలు ప్రత్యక్షర సత్యాలు. 'ప్రజలు మనతో ఉంటే అసాధ్యమంటూ ఏదీ ఉండదు. మనం మనుగడ సాగించగలం. ఇక్కడ కొనసాగుతున్న పునరావాస పనులు ఇచ్చే సందేశమిదే' అని విజయన్ అన్నారు. 'ఏ ఒక్క బాధితుడు ఒంటరిననే బాధతో ఉండరాదని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తోందని, కోల్పోయిన ఆప్తులనైతే తిరిగి తీసుకురాలేం కానీ వారిని అన్ని విధాల ఆదుకుంటామ'ని ఆ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కె రాజన్ చెప్పడం బాధితుల గుండె నిండా భరోసా నిలుపుతుంది. ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు వివిధ రూపాల్లో సాయం అందించగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి స్పందించే హృదయం లేకపోయింది. ఇప్పటివరకు చిల్లిగవ్వ సాయం కూడా అందించకపోవడం కమలనాథుల పాషాణ హృదయానికి నిలువుటద్దం. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మాత్రమే మంజూరు చేసింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపట్ల బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎంత వివక్షాపూరితంగా వ్యవహరిస్తుందో చెప్పడానికిది గొప్ప నిదర్శనం. వరదలు, కోవిడ్ ఇలా ఒకదాని వెంబడి ఒకటి వరుసగా ఇబ్బందులు రావడంతో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు రాష్ట్రం పోరాడుతున్న సమయంలో సంభవించిన ఈ ప్రకృతి విపత్తును తట్టుకొని, ధీరోదాత్తంగా నిలబడడం స్ఫూర్తిదాయకం. కేంద్రం మొండిచెయ్యి చూపించిన నేపథ్యంలో పునరావాస పనుల్లో ప్రజలు సహాయ సహకారాలు అందించేందుకు వీలుగా సిఎం ఒక స్పాన్సర్‌షిప్ పోర్టల్‌ను ప్రారంభించడం ముదావహం. స్పందించే ప్రజలు సహాయమందించడానికి, ఆ నిధుల నిర్వహణ పారదర్శకంగా ఉండడానికీ అది దోహదపడుతుంది. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), నేషనల్ సర్వీస్ స్కీమ్ కింద పాఠశాల, కళాశాల విద్యార్థులు సేకరించిన నిధుల వివరాలను ముఖ్యమంత్రి వెల్లడించడం మరింతమంది దాతలకు స్ఫూర్తినిస్తుంది. శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ 'రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం భవితపై బాధితులందరికీ గొప్ప ఆశను కలిగిస్తోందని' కొనియాడడం కొసమెరుపు!



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం

ఉగాది లేదా యుగాది, సంవత్సరాది (అంటే "సంవత్సర ప్రారంభం") అని కూడా పిలుస్తారు , ఇది హిందూ క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సర దినోత్సవం దీనిని భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో జరుపుకుంటారు. ఈ చక్రం వాస్తవానికి 60 సంవత్సరాలు కలిగి ఉంటుంది, ప్రతి సంవత్సరం వ్యక్తిగతంగా పేరు పెట్టబడింది. ప్రతి సంవత్సరం మొదటి రోజును 'ఉగాది' అంటారు. ఉగాది అనే పదాన్ని రెండుగా విభజించవచ్చు: ఉగా అంటే నక్షత్రాల గమనం మరియు ఆది అంటే ప్రారంభం. ఈ ప్రాంతాలలో దీనిని హిందూ చాంద్రమాన క్యాలెండర్ నెల చైత్ర మొదటి రోజున ఉత్సవంగా పాటిస్తారు. ఇది సాధారణంగా గ్రెగోరియన్ క్యాలెండర్ యొక్క మార్చి చివరిలో లేదా ఏప్రిల్ ప్రారంభంలో వస్తుంది. ఇది కొన్నిసార్లు అమావాస్య తర్వాత 27వ నక్షత్ర రేవతితో వస్తుంది. ఉగాది రోజు మార్చి విషువత్తు తర్వాత మొదటి అమావాస్య నాడు తిరుగుతుంది.

ఈ రోజును నేలపై ముగ్గులు / రంగోలి అని పిలువబడే రంగురంగుల నమూనాలను గీయడం, తోరణం అని పిలువబడే తలుపులపై మామిడి ఆకుల అలంకరణలు , కొత్త బట్టలు వంటి బహుమతులు కొనుగోలు చేయడం మరియు ఇవ్వడం, పేదలకు దానధర్మాలు చేయడం, నూనెతో మసాజ్ చేయడం తర్వాత ప్రత్యేక స్నానాలు చేయడం, పచ్చడి అనే ప్రత్యేక ఆహారాన్ని తయారు చేయడం మరియు పంచుకోవడం మరియు హిందూ దేవాలయాలను సందర్శించడం ద్వారా జరుపుకుంటారు. పచ్చడి అనేది తీపి, పుల్లని, ఉప్పగా, చేదు, వగరు మరియు కారంగా ఉండే అన్ని రుచులను కలిపే ఒక ముఖ్యమైన పండుగ ఆహారం . తెలుగు మరియు కన్నడ హిందూ సంప్రదాయాలలో, రాబోయే నూతన సంవత్సరంలో అనుభవాల యొక్క అన్ని రుచులను ఆశించాలి మరియు వాటిని సద్వినియోగం చేసుకోవాలి అనే సంకేత జ్ఞాపకం. సౌరామణ క్యాలెండర్



వ్యవస్థను అనుసరించేవారు కర్ణాటకలో ఉగాదిని పాటిస్తారు, సూర్యుడు మేష రాశిలోకి ప్రవేశించినప్పుడు, ఇది బైశాఖి పండుగ కూడా , మరియు స్థానికంగా సౌరామణ ఉగాది లేదా మేష సంక్రాంతి అని పిలుస్తారు. ఉగాది హిందువుల ముఖ్యమైన మరియు చారిత్రాత్మక పండుగ, మధ్యయుగ గ్రంథాలు మరియు శాసనాలు ఈ రోజున హిందూ దేవాలయాలు మరియు సమాజ కేంద్రాలకు ప్రధాన ధార్మిక విరాళాలను నమోదు చేస్తాయి. మహారాష్ట్రలోని గుడి పద్వా , గోవా వంటి భారతదేశంలోని అనేక ఇతర ప్రాంతాలలో హిందువులు అదే రోజును నూతన సంవత్సరంగా పాటిస్తారు మరియు మారిషస్‌లో జాతీయ ప్రభుత్వ సెలవుదినం.

**పచ్చడి పండుగ వంటకం :**

ప్రతీకాత్మకంగా ప్రజలకు గుర్తుచేస్తుంది, రాబోయే సంవత్సరం - మొత్తం జీవితంలో - కేవలం తీపి అనుభవాలను మాత్రమే కాకుండా, తీపి, పులుపు, ఉప్పగా మరియు చేదు భాగాల కలయికను కలిగి ఉంటుంది. వివిధ పదార్థాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నట్లే, ఏ సంఘటన లేదా ఎపిసోడ్ పూర్తిగా మంచిది లేదా చెడు కాదని గుర్తుచేస్తుంది. చేదు అనుభవాల మధ్యలో కూడా, తీపి క్షణాలు ఉంటాయి. రుచి అనుభవం కూడా తాత్కాలికమైనది మరియు అశాశ్వతమైనది అని కూడా గుర్తుచేస్తారుబీ అలాగే, జీవితం కూడా, బాధ ఆనందాన్ని సరైన తాత్కాలిక దృక్పథంలో ఉంచడం నేర్చుకోవాలి.

ఈ సందర్భంగా ప్రత్యేక వంటకాలు తయారు చేస్తారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో , పులిహోర, బొబ్బట్లు (భక్షలు/ పోలెలు/ ఒలిగలే), నూతన సంవత్సర బూరెలు మరియు పచ్చడి వంటి ఆహారాలు మరియు పచ్చి మామిడికాయతో తయారుచేసిన సన్నాహాలు ఈ సందర్భానికి బాగా సరిపోతాయి. వీటిలో, పచ్చడి (లేదా ఉగాది పచ్చడి ) అత్యంత ముఖ్యమైనది మరియు తీపి, పుల్లని, ఉప్పు, కారంగా, చేదు మరియు ఆస్ట్రింజెంట్ అనే ఆరు రుచులను అందించే పదార్థాలను కలిపి చట్నీ లాంటి వంటకాన్ని కలిగి ఉంటుంది. ఈ పండుగ హిందూ ఆహారాన్ని చింతపండు పేస్ట్ (పుల్లని), వేప పువ్వులు (చేదు), బ్రౌన్ షుగర్ లేదా తీపి బెల్లం (తీపి), టేబుల్ సాల్ట్ (ఉప్పు), పచ్చి మిరపకాయ (కారంగా) మరియు పచ్చి మామిడి (ఆస్ట్రింజెంట్) నుండి తయారు చేస్తారు. ఇది కొత్త సంవత్సరంలో సహేతుకంగా ఆశించవలసిన జీవితంలోని సంక్లిష్ట దశల యొక్క ప్రతీకాత్మక జ్ఞాపిక.

కర్ణాటకలో , హెూలిగే లేదా ఓబట్టు, మరియు మామిడికాయ ఊరగాయలు వంటి ఆహారాలను తయారు చేస్తారు. అదనంగా, కర్ణాటకలో యుగాది యొక్క ప్రత్యేకత ఏమిటంటే, వేప మరియు బెల్లం మిశ్రమం "బెవు-బెల్ల" ను సృష్టించడం, ఇది తీపి మరియు చేదు రెండింటినీ సూచిస్తుంది లేదా సిహి-కహి. ఇది జీవిత అనుభవాలను కొద్దిగా చేదు మరియు తీపి యొక్క సూచనతో సూచిస్తుంది.


### చింత చిగురుతోల

## ఆరోగ్య ప్రయోజనాలు



ఈ సీజన్‌లో విరివిగా లభ్యమయ్యే చింత చిగురుతో ఎన్నో లాభాలున్నాయి. రుచికరమైన ఆహారంగానే కాక దీన్ని తినడం వల్ల ఆరోగ్యం కూడా చేకూరుతుంది. మలబద్ధకం సమస్య తొలగిపోతుంది. పైల్స్ ఉన్న వారికి కూడా బాగానే పనిచేస్తుంది. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వల్ల చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచిది పెంచుతుంది. చింత చిగురును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి. యాంటీ ఇన్‌ఫ్లేమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. వేడి మసాలా పదార్థాలు తినడం వల్ల నోటిలో వచ్చే పగుళ్లు, పూతలను తగ్గిస్తుంది. శరీరంలో ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి అవసరమైన పోషకాలను అందిస్తుంది. దీనితో చేసిన వంటలను చిన్నారులకు తినిపిస్తే కడుపులో నులి పురుగుల సమస్య తగ్గుతుంది. విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇందువల్ల ఇది శరీర రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తుంది. యాంటీ సెప్టిక్, యాంటీ వైరల్ గుణాలు ఉన్నాయి. పలు రకాల క్యాన్సర్లు రాకుండా చూసే ఔషధ గుణాలున్నాయి. ఎముకలు దృఢత్వాన్ని సంతరించుకుంటాయి. థైరాయిడ్ సమస్యలు తగ్గుతాయి. రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలున్నాయి.

## నవ చైతన్యానికి నాంది



ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ, ఆధ్యాత్మికతను పెంపొందిం చుకునే పండుగ. ఉగాది పచ్చడి షడ్రుచులతో కూడి ఆరోగ్యానికి మేలు చేస్తుందని, పంచాంగ శ్రవణం ద్వారా గ్రహాల ప్రభావాన్ని అర్థం చేసుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయి. నవ చైతన్యానికి నాంది పర్వదినం 30న విశ్వావసు నామ ఉగాది ప్రభవ నుంచి అక్షయ వరకు గల అరవై సంవత్సరాలలో 39వదైన విశ్వావసు నామ సంవత్సరంలోకి అడుగు పెట్టబో తున్నాం. చైత్రమాస ఆగమనంతో ప్రకృతి పులకి స్తుంది. అంతటా కొత్తదనం సంత రించుకుంటుంది. నవచైత న్యానికి నాంది అవుతుంది. అనంత మైన కాలంలో సంవత్సరం ఒక ప్రమాణం. మానవ జీవనానికి, కాలస్వరూ పుడైన ఆ పరమాత్మకు మధ్య ఉన్న అనుబం ధాన్ని గుర్తు చేసుకొని, ఆధ్యాత్మికతను పెంచుకోవాలి. తదనుగుణంగా జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలి. చాంద్రమానం అనుసరించే తెలుగువారి సంవత్సరాది... ఉగాది. సంస్కృత పదమైన 'యుగాది' కాలక్రమంలో 'ఉగాది' అయింది. 'ఉ' అంటే నక్షత్రం, 'గ' అంటే గమనం. అలా ఉగాది చాంద్రమాన నక్షత్ర గమనంతో రూపుదిద్దుకున్నదనేది ఖగోళ, జ్యోతిష శాస్త్ర ప్రమాణం. ఇదే విషయాన్ని హేమాద్రి పండితుడు 'చతుర్వర్గ చింతామణి' గ్రంథంలో ప్రస్తావిస్తూ... బ్రహ్మ సృష్టిని ప్రారంభించిన రోజుగా దీన్ని పేర్కొన్నాడు. అఖండ దేవుడు తన 'స్మృతి కౌస్తుభం' గ్రంథంలో "చాంద్రమాన సంవత్సరంలోని తొలి మాసమైన చైత్రమాసంలో... తొలి తిథి అయిన పాడ్యమి- ఉగాది" అని తెలిపాడు. ఈ రోజునుంచి వసంత ఋతువు ఆరంభమవుతుంది. విధి విధానాలు, ఉగాది పచ్చడి...కొత్త సంవత్సరం మొదలైన సందర్భంలో... ఆచరించవలసిన విధి విధానాలను మన పూర్వ ఋషులు ఎన్నడో నిర్దేశించారు. దాని ప్రకారం... ప్రాతఃకాలంలో అభ్యంగన స్నానం చేయడం ఉగాదినాటి తొలి నియమం. దానికి ముందు ఇంటిలోని పెద్దవారితో తలకు నూనె పట్టించుకొని, వారి ఆశీస్సులు పొంది, స్నానం చేయడం వల్ల అలక్ష్మి తొలగిపోతుందనీ. లక్ష్మీ దేవి అనుగ్రహిస్తుందని పూర్వులు చెప్పారు. అలాగే నూతన వస్త్రాలు ధరించడం, దైవారాధన చేయడం, ఉగాది పచ్చడిని దైవానికి నివేదించి పరగడుపున ఆరగించడం, పెద్దల ఆశీస్సులు పొందడం లాంటివి విధులుగా నిర్దేశించారు. ఉగాది పచ్చడి ఈ పండుగకు ప్రత్యేకం. అది అమృత సమానం. విశేషమైన రోగ నిరోధక శక్తి కలిగినది. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఈశ్వర ప్రసాదంగా స్వీకరిస్తే, ఏడాదంతా సౌఖ్యదాయకంగా ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి. **పంచాంగ శ్రవణం :** అలాగే ఉగాది నాడు తప్పనిసరిగా పంచాంగాన్ని పూజించాలి. పంచాంగ శ్రవణం చేయాలి. పంచాంగం అంటే తిథి, వారం, నక్షత్రం, కరణం, యోగం అనే అయిదు అంగాలను కలిగినది. ఏడాది కాలాన్ని ప్రమాణంగా చేసుకొని... ఆ కాలంలో గ్రహాల సంచారం, అవి కలిగించే ఫలితాలు, ఆయా నక్షత్ర జాతకులు పొందబోయే శుభాశుభ ఫలితాలు, రాజపూజ్య అవమానాలు, ఆదాయ వ్యయాలు, కందాయ ఫలాలు... ఇలా పలు విషయాలు పంచాంగంలో సవివరంగా ఉంటాయి. అలాగే గ్రహ సంచారాలు, నక్షత్ర గమనం, పండుగల నిర్ణయం, శుభ ముహూర్తాలు... ఇవన్నీ పంచాంగాన్ని అనుసరించే ఉంటాయి. ముఖ్యంగా కర్తరీ నిర్ణయం సూర్యుడి ఆధారంగా జరుగుతుంది. వాతావరణ మార్పులను సూచించే కర్తరీ నిర్ణయం కర్షకులకు ఎంతో ముఖ్యం. ఇవే కాకుండా, గ్రహణాలు, పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చు. గ్రహాలు పరమాత్ముని అధీనంలో ఉంటాయి. పంచాంగ శ్రవణం చేసి, పరమాత్ముని ప్రార్థించినవారికి ఆయన కృప నిస్సంశయంగా కలుగుతుంది. మనం నిత్యం చేసే పూజా విధిలో ఈ అయిదు అంగాలను స్మరించుకోవడమే సంకల్పం. తిథి... శ్రేయస్సును ఇస్తుంది. వారం... ఆయుష్షును కలిగిస్తుంది. నక్షత్రం... పాపాలను తొలగిస్తుంది. యోగం... రోగాలను తొలగిస్తుంది. కరణం... కార్యాలకు విజయం చేకూరుస్తుంది. అందుకే పంచాంగాన్ని ఒక ఏడాదికి సంబంధించిన 'కాల విజ్ఞాన సర్వస్వం' అని చెప్పవచ్చు.


### ఉగాది రోజున ఈ పనులు అస్సలు చేయకూడదు..

## చేస్తే దారిద్రమంతా మీకే!



ఉగాది అనేది తెలుగు ప్రజలకు ఎంతో ప్రత్యేకమైన పండగ. ఈ పండగతోనే తెలుగు ప్రజలకు నూనత సంవత్సరం ప్రారంభం అవుతుంది. రెండు రాష్ట్రాల్లోని ప్రజలకు ఇది ఎంతో ప్రత్యేకమైన ఇష్టమైన పండగ ఇది. ఈ పవిత్రమైన పండగను సంప్రదాయ బద్ధంగా, తెలుగు ఆచారాల ప్రకారంగా జరుపుకుంటారు. తమ కుటుంబాల నుంచి దూరంగా ఉన్నా.. ఎక్కడ ఉన్నా ఈ పండగను సంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారు. అయితే అంతటి పవిత్రమైన పండగ రోజున ప్రతి ఒక్కరూ కొన్ని పనులను చేయకూడదు. ఆ పనులు చేయడం వలన అపశకునాలు, చెడు జరిగే అవకాశం ఉంటుందని పండితులు చెబుతుంటారు. ఆ సంవత్సరం మొత్తం అత్యంత దుర్భరమైన ఫలితాలు వస్తాయని చెబుతున్నారు. అసలు ఉగాది రోజున ఎలాంటి పనులు చేయకూడదు? చేస్తే ఏమవుతుంది అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఉగాది రోజు చేయకూడని పనులు ఇంటిని శుభ్రం చేయడం ' ఉగాది రోజు పచ్చడి తినకపోతే ఏమవుతుందో తెలుసా? ఉగాది ఎందుకు జరుపుకుంటారంటే?" ఉగాది రోజున ఎట్టి పరిస్థితుల్లో ఇంటిని శుభ్రపరచకూడదు. ఇలా చేయడం వలన ఇంట్లోని లక్ష్మీదేవి బయటికి వెళ్ళిపోతుందని చెబుతుంటారు. అందుకే చాలా మంది నిపుణులు, పెద్దలు ఉగాది రోజున ఇంటిని శుభ్రపరచకూడదని, శుభ్రపరిస్తే మంచిది కాదని చెబుతారు. ఒకవేళ మీ ఇంటిని శుభ్రపరుచుకోవాలనుకుంటే ముందురోజే ఇంటిని శుభ్రపరుచుకోవాలి. మాంసాహారం, మద్యం సేవించడం అదృష్టం తలుపు తడుతోంది..ఈ 4 రాశుల వారికి ఉగాది నుంచి రాజయోగం ఖాయం,మీ రాశి ఇందులో ఒకటా?" ఉగాది చాలా సాంప్రదాయకమైన పండగ అని తెలిసిందే. ఈ సాంప్రదాయకమైన పండగకు తెలుగు ఆచారాల్లో చాలా ప్రత్యేకత ఉంటుంది. అందుకే ఈ పండగ రోజున ఎట్టి పరిస్థితుల్లో మాంసాహారం తినడం, మద్యం సేవించడం వంటివి చేయకూడదు. ఇలా చేయడం అశుభం అని, ఇలా చేస్తే నెగెటివ్ ఎనర్జీ, దుష్ప్రయోజనాలు కలుగుతాయని చెబుతుంటారు. అందుకే ఈ ఉగాది రోజున మీరు మాంసాహారం తినడం, మద్యం సేవించడం తినకూడదు. అప్పులు ఇవ్వడం, తీసుకోవడం ఉగాది రోజున చేయకూడని పనుల్లో అప్పులు తీసుకోవడం, ఇవ్వడం ఎట్టి పరిస్థితుల్లో చేయకూడదని చెబుతుంటారు. ఆరోజున అప్పులు తీసుకున్నా, ఇచ్చినా చాలా సమస్యలు వచ్చే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అప్పు ఇస్తే లక్ష్మీదేవి వెళ్ళిపోతుందని, ఆ డబ్బు తిరిగి వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటుందని చెబుతుంటారు. అలాగే అప్పు తీసుకుంటే ఆ అప్పు తీరడానికి చాలా సమయం తీసుకుంటుందని, తీరడం చాలా కష్టమని పేర్కొంటుంటారు.

## ఉగాది ముచ్చట!



ఉగాది ముచ్చట చూద్దామని
ఉవ్విళ్ళూరాను..ఊరెళ్ళాను
మామిడి పూత..వేప పువ్వు
అరటి గెల..చెరుకు గడ
కోకిల పాట..నాగలి నడక
ఊహిస్తూ ఉరుకున పోయాను
కుండల కొద్దీ మంచు కురిసి
మామిడి పూత రాలింది
వడగండ్ల వాన విరుచుకుపడి
అరటి గెల నేలకొరిగింది
మంటలు రేపే వేసవి వేడికి
చెరుకు మాడి, వంట చెరుకైంది
సాగు సజావుగా సాగని బతుకులో
నాగలి నడక మరిచింది
గాలి నిండా కాలుష్యంతో
గండు కోకిల గొంతు మండింది.
అవును,
నాకిప్పుడు ఉగాదులు లేవు
చేజేతులా తెచ్చుకున్న శిశిరాలే.
వసంతాల వర్ణనలు
ఇప్పుడు అభూత కల్పనలే!



### తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ
## వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్తపేట మండలం వాడపాలెం గ్రామంలో తెలుగు దేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు.




## విద్యార్థుల అదృశ్యం కేసును ఛేదించి జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు చేతుల మీదుగా అవార్డు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఒకరోజు గడవక ముందే ఆరుగురు విద్యార్థుల అదృశ్యం కేసును ఛేదించి జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు చేతుల మీదుగా అవార్డు అందుకోవడం తో పాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నుంచి ప్రశంశలు పొందిన కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ విద్యాసాగర్, ఆలమూరు సబ్ ఇన్స్పెక్టర్ ఎం.అశోక్‌లకు హృదయపూర్వక శుభాభి వందనాలు తెలియజేశారు.



### 43 ఏళ్లుగా తెలుగు ప్రజల గుండెల్లో పెట్టుకున్న పార్టీ
# తెలుగుదేశం పార్టీ : గుబ్బల మూర్తి





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజల ఆశీస్సులతో కార్య కర్తల అండతో విరాజిల్లుతున్న పార్టీ 43 ఏళ్లుగా పార్టీ విరాజి ల్లుతుందంటే కార్యకర్తలు ఎన్నో పోరాటాలు త్యాగాలు దాగి ఉన్నా యి. నాయకులు మారారేమో గానీ కార్యకర్త ఎన్ని కష్టాలు ఎదురైనా పట్టిన జండా వీడలేదు. దేశంలోనే ఏ పార్టీకి లేనివిధంగా కోటిపైగా సభ్యత్వలతో పార్టీ ఉందంటే అది ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే పేద ప్రజల కోసం స్థాపించిన పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నాడు అన్న నందమూరి తారక రామారావు ఒక మంచి ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించారు. అనతి కాలంలోనే ప్రజా ఆశీస్సులతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పాలనలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారు. ఎన్నో సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించారు.సంక్షేమ పథకాలకు పునాదిగా తెలుగుదేశం పార్టీ అనే చెబుతారు. నందమూరి తారకరామారావు తర్వాత బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు నాయుడు అటు పార్టీని కార్యకర్తలను నిలుపుకుంటూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లారు.ఆయన స్వీయ పరిపాలనలో టెక్నాలజీని అభివృద్ధి పరిచారు ఒక విజన్ తో రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచారు.నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నేడు నవ్యాంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చెక్కు చెదరని ఆత్మవిస్వాసంతో తన అనుభవంతో తన ఆలోచనలతో రాష్ట్రాన్ని ప్రగతి పదంలో ముందుకు తీసుకెళు తున్నారు.తన వారసుడు నారా లోకేష్ పార్టీ బాధ్యతలను తన భుజస్కంధాలపై మోస్తూ పార్టీకి సేవలు అందిస్తున్నారు. కార్యకర్తలకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి కార్యకర్తల కుటుంబాన్ని తన బాధ్యతగా తీసు కుంటూ కార్యకర్తలకు అండగా నారా లోకేష్ నిలుస్తు న్నారు. రెడ్ బుక్ తెరిచి ప్రత్యర్థులకు ప్రళయుద్ధై చెమటలు పట్టిస్తున్నారు. కొత్తపేట నియోజకవర్గంలో యువకుడిగా రాజకీయ రంగ ప్రవేశం చేసి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి సేవలందిస్తున్న బండారు సత్యానందరావు కార్యకర్త స్థాయి నుండి తన కృషితో



నియోజకవర్గంలో బలమైన నాయకుడి గా ఎదిగారు.కొత్తపేట నియోజక వర్గంలో 40 సంవత్సరాల నుండి తానే ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలుస్తూ నేడు నాలుగోసారి ఎమ్మెల్యేగా కొన సాగుతున్నారు. టిడిపి ఆవిర్భావానికి ముందు రాష్ట్రంలో కాంగ్రెస్ ఏకపక్షపాలన కొనసాగేది.పెద్ద పెద్ద భూస్వాములు వారసత్వంతో లభించిన నాయకులు ఉండేవారు. యువకులకు కులమతాలకు అతీతంగా చిన్న చిన్న వారికి తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తర్వాతే రాజకీయ పునాదులు ఏర్పడ్డాయి. ఎంతోమందికి రాజకీయ ఓనమాలు నేర్పి నాయకులుగా తీర్చిదిద్దిన పార్టీ తెలుగుదేశం పార్టీ నేడు 43వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూన్న తెలుగుదేశం నాయకులు గుబ్బల మూర్తి.

### హిందూ దేవాలయాల మధ్యన కొత్తపేట బోడిపాలెం వద్ద గల
# బ్రాందీ షాపు మనోజ్ వైన్స్‌ని వెంటనే తొలగించాలి





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** హిందూ దేవాలయాల మధ్యన కొత్తపేట బోడిపాలెం వద్ద గల బ్రాందీ షాపును వెంటనే తొలగించాలని ఎక్సైజ్ ఆఫీసు దగ్గర ధర్నా నిర్వహించిన బాధితులు. విషయం గతంలో ఈ షాపుపై స్థానిక హిందూ బంధువులకు చాలా ఇబ్బందులు ఉన్నాయని ఎక్సైజ్ సిఐకి మరియు ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగింది. అయితే వారికి తాత్కాలిక లైసెన్స మాత్రమే 20 రోజులకు మాత్రమే ఇచ్చాము తరువాత మారుస్తామని అధికారులు చెప్పడం జరిగింది కానీ ఇప్పటివరకు షాపు ఎటువంటి మార్పులు జరగలేదని స్థానికులు ఆగ్రహిం హించి ఈరోజు ఎక్సైజ్ సర్కిల్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది సిఐ అందుబాటులో లేకపోవ డంతో ఎస్ఐ రామచంద్రరావుకి ఫిర్యాదు ఇచ్చి వెంటనే మనోజ్ వైన్స్ తొలగించాలని లేనిచో పెద్ద ఎత్తున హిందూ ధార్మిక సంఘాలు ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ మొదలగు సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలియజేశారు అనంతరం ఆర్డిఓకి కూడా కలిసి ఫిర్యాదు ఇవ్వగా ఆయన స్పందించి పరిశీలించి మనోజ్ వైన్స్ ను వేరే చోటికి మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరు సత్యానందరావు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బెల్టుషాపులు నిర్వహిస్తు న్నారని అధికారులు మామూలు మత్తులో ఇవి పట్టించుకోవటం లేదని ఆయన ఆగ్రహించారు కొత్తపేట మండల శాఖ అధ్యక్షులు సంపతీ కనకేశ్వరరావు పాలాటి మాధవస్వామి ఇల్లా పల్లం శెట్టి పెన్నాడ నారాయణరావు మరియు స్థానికులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### మందపల్లి శ్రీ మందేశ్వర (శనేశ్వర) స్వామివారి దేవస్థానంలో
## భక్తి జనం మరియు ఆదాయం వివరాలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం,మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ. 3,30,890/-లుమరియు అన్న ప్రసాదం విరాళాలుగా రూ.76,7,82 /-లు మొత్తం వెరసి రూ.407,672/- ఆదాయం వచ్చింది అని అనపర్తి నియోజకవర్గం బిజెపి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఫ్యామిలీ శ్రీ స్వామివారి తైలాభిషేకం జరిపించుకుని ఉన్నారు హైదరాబాద్ వాస్తవ్యలు డా. రాజేష్ అన్నదానం విరాళంగా 10116/-ఇచ్చి యున్నారు అని తెలియజేశారు.

## ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు అదృశ్యమైన విద్యార్థులు దొరికారు

### - రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** తల్లిదండ్రులు మందలించారని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థుల జాడను పోలీసులు 24 గంటలు గడవకుండానే తెలుసుకున్నారు.ఆలమూరు ఖండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోగా శుక్రవారం తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.దీంతో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, ఎస్సై అశోక్ గాలింపు చర్యలు చేపట్టారు. సిఐ విద్యాసాగర్ బృందం బాలలను గుర్తించి ఆలమూరు తీసుకుని వస్తున్నారు. విద్యార్థుల జాఢ కనుక్కోవడానికి కృషి చేసిన మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



### తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలు నమోదును దాటి
# అతి పెద్ద కుటుంబంగా మారింది: ఎమ్మెల్యే

### - తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** ఆత్మగౌరవ నినాదంతో తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సత్యానందరావు ఆత్మ గౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట బస్టాండ్ సెంటర్ మరియు రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన



వేడుకలలో సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారా యణరెడ్డి పాల్గొన్నారు. కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి,కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు.ఈ





సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావును స్మరిస్తూ ఆయన సేవలను కొనియాడారు. రామారావు ముఖ్యమంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని ప్రజల ముందుకు వచ్చి ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చారని చెప్పారు. తరువాత నారా చంద్రబాబునాయుడు పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు.జాతీయ ప్రధాన కార్యదర్శిగా పగ్గాలు చేపట్టిన నారా లోకేష్ పార్టీ కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యకర్తలను కాపాడుకుంటున్నారని అన్నారు. అందరి సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలు నమోదును దాటి అతిపెద్ద కుటుంబంగా మారిందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముందుగానే వచ్చేసిన విద్యానిధి పాఠశాలలో ఉగాది వేడుకలు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యానిధి పాఠశాలలో ఉగాది వేడుకలు ముందు గా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. విద్యానిధి సంస్థ అధినేత ఏ.బి.నాయుడు మాట్లాడుతూ ఉగాది పండుగ విశిష్టతను వివరించారు. శనివారం ఫాల్గుణ బహుళ అమావాస్య" అని, కొత్త అమావాస్యగా దైవాన్ని పూజించి కొత్త కార్యక్రమాలని మొదలు పెడతారని తెలిపారు. ఈ కొత్త ఉగాది శ్రీ విశ్వావసు నామ సంవత్సరం అని, ఈ పండుగ రోజున ఆచరించవలసిన విషయాలను విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఏ.బి.నాయుడు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.




### తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు
### తెలియజేసిన జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షరీఫ్




**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రావులపాలెంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానంద రావు మర్యాదపూర్వకంగా కలిసి తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మీరాన్ షరీఫ్.

## వెదిరేశ్వరం గ్రామంలో మసీదును ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం మండలం వెదిరేశ్వరం గ్రామంలో నూతనంగా నిర్మించిన మస్జిద్ ఎ అఫ్రోజ్ మసీదును కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి, చిలువూరి సతీష్ రాజు, సయ్యాపరాజు రామకృష్ణరాజు,సాయి రాజు,సాధనల శ్రీను, గంట సుబ్బారావు, చిట్టూరి శ్రీను మరియు తదితరులు పాల్గొన్నారు.

### తాళ్లమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** కొత్త పేట కమ్మిరెడ్డి పాలెంలో వేంచేసి ఉన్న శ్రీ తాళ్లమ్మ తల్లి అమ్మ వారి జాతర మహోత్సవంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యా నంద రావు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

## పేరూరులో తెలుగుదేశం పార్టీ
# 43వ ఆవిర్భావ దినోత్సవం



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం జాతీయ తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ వేడుకలు పేరూరు గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి ఆద్వర్యంలో గ్రామ కమిటీ అద్యక్షులు మంథా పణి అద్యక్షతన ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో చంద్రమౌళితో పాటు అమలాపురం రూరల్ మండల యస్‌సి సెల్ ప్రదాన కార్యదర్శి ఆకుమర్తి రమేష్ పాల్గొన్నారు.



## పంచాయతీ వార్డు మెంబర్ అంబటి నవీన్ అదృశ్యం
## కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం పలివెల గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ అంబటి నవీన్ ఇంటినుండి అదృశ్యమవడంతో విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు స్పందించి నవీన్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. స్థానిక పోలీస్ అధికారులతో మాట్లాడి నవీన్ ఆచూకీ త్వరిగతిన తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నవీన్ త్వరలోనే ఇంటికి తిరిగి వస్తాడని ఎమ్మెల్యే సత్యానందరావు నవీన్ కుటుంబ సభ్యులకు తెలిపి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.



# అమ్మలను కన్న అమ్మ శంఖవరం నూకాలమ్మ..!

## - భక్తి ప్రపత్తులతో సాగిన తీర్థం మహోత్సవం - వారం రోజులుగా సాగుతున్న ఉత్సవాలు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత దేశంలోని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన స్థానిక గ్రామ దేవత నూకాలమ్మ. ఈ అమ్మ వారికి నూకాంబికని మరో పేరు ఉంది. అమ్మ వారి తొమ్మిది శక్తి రూపాల్లో శ్రీశ్రీశ్రీ నూకాంబిక రూపం ఒకటి. ప్రాచీన కాలంలో శ్రీఅనఘా దేవిగా నూకాలమ్మ ప్రసిద్ధి చెందింది. విశ్వ సృష్టికర్త శ్రీ శక్తి అమ్మవారు అని, పాల్గుణ బహుళ అమావాస్య (అమావాస్య) నుండి ఏప్రిల్ (అమావాస్య) వరకు ఉన్న కాలంలో సృష్టి జరిగిందని నమ్ముతారు. ఈ పవిత్ర కాలంలో శ్రీ నూకాంబికా అమ్మ వారికి చాలా మతపరమైన ఆచారాలు, పూజలు జరుగుతాయి. ఆదివారం, మంగళవారం, గురువారాలు శ్రీ నూకాంబిక అమ్మ వారికి పూజలు చేయడానికి అనుకూలమైన రోజులుగా భావిస్తారు. అమ్మ వార్ని సేవిస్తారు. కొత్త అమావాస్య వస్తోందంటే చాలు నూకాలమ్మ భక్తులకు ఎంతో ఆనందం. గ్రామాల్లోని ఈ అమ్మ వారి ఆలయ ప్రాంగణాలే కాకుండా చెట్టు, పుట్ట, గుడి, బడి అమ్మకు ఆవాసమే. అమ్మ వెలసిన ఊరంతా పండుగ వాతావరణం సంతరించు కుంటుంది. ఒక్కో ఊరి, ప్రాంతం అమ్మ వారి ఆవిర్భావానికి ఒక్కో చరిత్ర ఉంటుంది. తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గంలోని మండలం కేంద్రమైన శంఖవరం బస్టాండ్ సెంటర్లో కొలువైన ఈ నూకాలమ్మను దర్శించు కునేందుకు పరిసర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు ఏటేటా ఇక్కడకు



వస్తుంటారు. ఈ నేపథ్యంలో అమ్మ జాతరకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. 28 వ తేదీ రాత్రి జాగారంతో అమ్మ వారి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాల్లో జాతరను కూడా నిర్వహిస్తారు. ఈ నూకాలమ్మ వారి ఆలయానికి ఈ ప్రాంతంలో ఎంతో చారిత్రాత్మక ప్రాముఖ్యత ఉంది. ఆధ్యాత్మిక చింతనతోను, భక్తి తత్పరతతోను, పలు గ్రామాల భక్తులకు అమ్మ వారి దర్శన భాగ్యం కల్పించే బలమైన సంకల్పంతోనూ గ్రామస్తులు ఈ అమ్మను ఇక్కడ 153 ఏళ్ల క్రితం నెలకొల్పారు. అలాగే అమ్మ వారికి సోదరుడైన పోతురాజు ప్రతిమను కూడా అప్పట్లోనే ఆలయం ఎదురుగా అమ్మ వారికి అభిముఖంగా ప్రతిష్టించారు. నాటి నుంచి ఈ అమ్మ వారు మహిమ గల తల్లిగా పూజలు అందు కుంటున్నారు. శంఖవరం ప్రజల ఆడపడచుగా పేరుగాంచిన ఈ అమ్మ వారు ఏటేటా ఈ ఉత్సవాల్లో ఓ కుటుంబం నుంచి ప్రత్యేకంగా తొలి పూజలను అందుకుంటూ వస్తున్నారు. ఒక్కో ఏటా స్థానికంగా ఉన్న ఒక్కో పెద్ద ఈ ఉత్సవాలకు నేతృత్వం వహిస్తూ బాధ్యతగా పరమ పవిత్రంగా నిర్వహించడం ఓ సంప్రదాయంగా వస్తున్నది. ఉత్సవం సందర్భంగా అమ్మ వారిని ఆ పెద్ద తన ఇంటికి ఓ ఆడపడుచుగ తోడ్కొని వస్తారు. అక్కడ అమ్మ వారికి పానుపు వేసి, మురుకులు, పసుపు కుంకుమలను సమర్పిస్తారు. ఇక ఉత్సవ ప్రాధాన్యత విషయానికి వస్తే... అమ్మ ప్రతిరూపమైన గరగలను సముద్ర స్నానానికి జాతరకు వారం రోజులు ముందుగానే తరలించి, స్నాన ఘట్టం పూర్తయ్యాక భక్తులు అమ్మ వారిని శంఖవరం తోడ్కొని వస్తారు. పిదపనే అమ్మ వారిని ప్రత్యేక అలంకరించి, అమ్మ వారిని పల్లకీలో ఆసీనురాలిని చేసి ప్రజల సందర్శనార్థం గ్రామంలో ఊరేగిస్తారు. జాతర రోజు శంఖవరం ఓ తిరునాళ్ళలా ఉంటుంది. తీర్థం జరుగుతుంది. ఊళ్ళోని భక్తులు అందరూ పసుపు, కుంకుమ, చీర, రవికె, టెంకాయలు, ఫల పుష్పాలతో బయలుదేరి అమ్మను పూజిస్తారు. అమావాస్య చీకట్లను పారద్రోలి వెలుగులను ప్రసరింప చేసేందుకు పిల్లా పెద్దలు అంతా ఆముదపు తైల గింజలతో చేసిన ఆముదపు దీప పుల్ల కాగడాలను వెంటబెట్టుకొని వస్తారు. అమ్మ వారి ఆలయం చుట్టూ ముమ్మారు ప్రదక్షిలను చేసి తదుపరి అమ్మ వార్ని దర్శించు కుంటారు. పాత మొక్కుబడులను చెల్లించుకుని ఆపై కొత్త మొక్కులు కోరుకుంటారు. శెనగపప్పు, అరటి పళ్ళను ఆలయంపైకి విసిరి కింద పడిన వాటిని స్వీకరించి వాటినే అమ్మ వారి ప్రసాదంగా స్వీకరిస్తారు. దీనినే మహా ప్రసాదంగా ఇరుగు పొరుగు వారికి కూడా పంచి తమ భక్తిని చాటు కుంటారు. శంఖవరంలోని ఈ జాతరకు శంఖవరం గ్రామస్తులు పొరుగూళ్ళలోని తమ బంధువులను ఆహ్వానించడం, వారు కూడా అమ్మ వార్ని దర్శించు కోడం ఎన్నో ఏళ్లుగా సంప్రదాయంగా కొనసాగుతోంది.


## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న టిడిపి నేతలు



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలంలోని పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లో దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు చిత్రపటానికి, పలు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేశారు. తెలుగుదేశం పార్టీ నేతలు మాట్లాడుతూ పేదల పక్షపాతిగా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని , ప్రతి ఒక్కరికి విద్య వైద్యం అందాలి అన్నది తెలుగుదేశం పార్టీ యొక్క సంకల్పం మొదటి నుంచి ఉందని పలువురు అన్నారు. ఈ సందర్భంగా పోలేకుర్రు పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో జండా ఎగరవేసి కేకులు కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం నియోజక వర్గం ఎస్సీ సెల్ టిడిపి అధ్యక్షుడు జక్కల ప్రసాద్ బాబు, సాధనాల వెంకట శివరామకృష్ణ, సాధనాల ప్రసాద్, యేరుపల్లి వీరన్న, దున్నా సింహాద్రమ్మ,వడ్లమూరి సతీష్, రాంబాబు, బుచ్చి బాబు, ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పరిధిలోని కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాయిప్రియ సేవా సమితి 139వ వారం అన్నదానం

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం కేంద్రం పిఠాపురం పశువుల సంతలో సాయిప్రియ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాతలైన రైతులకుగా నిరవధికంగా వారానికి ఒకరోజు చొప్పున మధ్యాహ్నం పూట నిర్వహిస్తున్న అన్నదానం ఈ శనివారంతో 139 వ వారానికి చేరుకుంది. అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అన్న లోకోక్తి అనుసారం దేశానికి వెన్నెముకైన అన్నదాతకు పెట్టెడు అన్నం పెట్టి వారిని ఆదుకుంటే అదే మహా భాగ్యమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి, గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ తలంచారు. గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన శ్రీనివాస్ చేబ్రోలు కేంద్రంగా తను వ్యవస్థాపక అధ్యక్షుడుగా సాయిప్రియ సేవా సమితి ద్వారా వివిధ ప్రజాభివృద్ధి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నసదుపాయ కేంద్రం పేరుతో పిఠాపురం పట్టణంలో పశువుల సంత కేంద్రంగా రైతులు, పశువుల బేరగాళ్ళైన మధ్యవర్తులు, స్థానిక వివిధ ఆస్పత్రులకు వచ్చే దూర ప్రాంతాల రోగులకూ ప్రతీ శనివారం మధ్యాహ్నం అన్నదానాన్ని నిర్వహిస్తూ ఉన్నారు. ఈ అన్నదానం ఈ శనివారంతో 138 వ వారానికి చేరుకుంది. దీనిని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సేవా



స్ఫూర్తితో నిర్వహిస్తున్నారు. నేటి ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2.15 గంటల వరకు రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రులకు వచ్చిన ఔట్ పేషెంట్లకు కలిపి 650 మందికి అన్నదానం చేశారు. అన్నార్తులు ఈ అన్న సదుపాయ కేంద్రంలో తమ ఆకలిని తీర్చుకున్నారు. వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన సఖినాల లచ్చబాబు, కోలా నాని, కీర్తి చిన్నా, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అభినందించారు. తమ ఈ సేవలను పిఠాపురం పశువుల సంతకు వచ్చే అందరు రైతులూ సద్వినియోగం చేసుకోవాలని శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియా సేవా సమితి ప్రధాన కార్యాలయం ఓ ప్రకటనలో కోరింది.


# పాస్టర్ ప్రవీణ్ మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి నిరసనగా శుక్రవారం సాయంత్రం గోకవరం బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ప్రముఖ ఎస్సీ నాయకుడు జంగం సుబ్బారావు ఆధ్వర్యంలో జరిగిన కొవ్వొత్తుల ప్రదర్శనలో దళిత, క్రైస్తవ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, దళితులకు, క్రైస్తవులకు రక్షణ కల్పించాలని వారంతా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ కుమార్ పగడాల ప్రసంగాలు ఎంతో ఆలోచింప చేసేవిగా ఉండేవని, అలాంటి గొప్ప మేధావి,మంచి దైవ సేవకుడి మృతి బాధాకరమని అన్నారు. జంగం సుబ్బారావు మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని, పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పాస్టర్ పి. ఎర్నెస్ట్ మోజెస్ మాట్లాడుతూ దైవ సేవకుడు ప్రవీణ్ పగడాల నిర్జీవుడవడం దురదృష్టకరమని,ఆయన మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవ మైనారిటీలకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. జువ్వల రాంబాబు, తాళ్ళూరి బాబు రాజేంద్రప్రసాద్ మాట్లాడారు. కొవ్వొత్తుల ర్యాలీలో దళిత క్రైస్తవ నాయకులు దారా ఏసురత్నం, అర్దాల కుమార్ బాబు,పాము బాబురావు, దువ్వాడ రాజా,మచ్చ శామ్యూల్ జాన్, సోమాబత్తుల విజయకుమార్, డాక్టర్ బి.కిరణ్ బాబు, సమతం గన్నెయ్య,ఆనంద్ కుమార్, ఉసురుమర్తి రామారావు, డాక్టర్ విల్సన్,సి.పి.ఐ నగర కార్యదర్శికొండలరావు, ఎఐఎస్ఎఫ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలపూడి సునీల్,ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పి.త్రిమూర్తులు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా కార్యదర్శిపి.లావణ్య, నాగేశ్వరరావు, జంగం పృథ్వీ, మోత నాగలక్ష్మి, పులిదిండి ఆనంద్ కుమార్, దొండపాటి క్రీస్పఫర్, భీరా విజయ్,

## రోగి ప్రాణాలను రక్షించిన
# రాజమండ్రి ఆర్.ఎ.సి.సి వైద్య బృందం

## - అత్యంత క్లిష్టమైన వ్యాధికి విజయవంతంగా చికిత్స - 16 గంటల్లో వ్యాధి నిర్థారణ




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అత్యవసర స్థితిలో రాజమండ్రి ఆర్.ఎ.సి.సి ఐసియులో చేరిన 61 సంవత్సరాల వయస్సు గల మహిళకు 16 గంటల్లో చికిత్స అందించి రోగిని 5 రోజుల్లో డిశ్చార్జి చేశామని ఆర్ఎసిసి హాస్పిటల్ ఐసియు డివిజన్ వైద్యులు డాక్టర్ చంద్రమౌళి చెప్పారు. 24 గంటలు పట్టే చికిత్స ను రాజమండ్రి సిటీలో 16 గంటల్లో అత్యవసర వైద్య చికిత్సను అందించడం అరుదైన విషయ మని చెప్పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆమెకు డయాబెటిస్ అదుపులో లేకపోవడం వల్ల కిడ్నీలు కూడా దెబ్బతిన్నాయని, గత 5 రోజులుగా తీవ్రమైన శ్వాస సమస్యతో బాధపడుతూ, ఒక్కసారిగా కఫంలో రక్తం రావడం వంటి లక్షణాల తో ఆమెను మధ్యరాత్రి సమయంలో హాస్పిటల్‌లో చేర్పించారని తెలిపారు. ఆమెను పరీక్షించగా బ్లడ్ షుగర్ చాలా అధికంగా ఉండటం,శరీరంలో యాసిడిటీ పెరగడం,ఊపిరితిత్తుల్లో నీరు చేరడం (పల్మనరీ ఎడెమా) వంటి లక్షణాలు ఉండడంతో వెంటనే వెంటిలేటర్‌కు జత చేయాల్సి వచ్చిందని చెప్పారు. దీంతో పాటు హిమోగ్లోబిన్ హఠాత్తుగా 11 నుండి 7కి పడిపోయిందని క్రియాటినిన్ స్థాయి 1.6 నుండి 4.5కి పెరిగిందని, మూత్రంలో రక్తపు గుర్తులు, కాళ్లపై చిన్న చిన్న గుబురు పుండ్లు కనిపించా యని వివరించారు. ఇవన్నీ కలిసి చూడగా ఇది ఒక అరుదైన, ప్రమాదకరమైన వ్యాధి అయిన పల్మో-రెనల్ సింద్రోమ్ అనే సమస్య కావచ్చని వైద్యులు అనుమానించారని,ఇది వాస్క్యులైటిస్ లేదా యాంటీ జిబిఎం డిసీజ్ కావొచ్చని అని ఊహించామని డాక్టర్ చంద్రమౌళి చెప్పారు.ముఖ్యమైన చికిత్సలు 16 గంటల లోపల ఊపిరితిత్తులలో రక్తస్రావాన్ని నిర్ధారిం చేందుకు బిఎఎల్ బి ఏ ఎల్ పరీక్ష, కిడ్నీ బయాప్సీ, చర్మ బయాప్సీ, ఆటోఇమ్యూన్ బ్లడ్ టెస్టులు, బలమైన స్టెరాయిడ్ మందు ప్రారంభం శనివారం, ఆదివారాలు వచ్చేస్తు న్నందున బయాప్సీ నమూనాలను వెంటనే ఎయిర్ మెయిల్ ద్వారా పంపించడం జరిగిందని డాక్టర్ చంద్రమౌళి చెప్పారు. ఆదివారం నాటికి స్పష్టమైన నిర్ధారణ జరిగిందని, యాంటీ-జిబిఎం డిసీజ్ కాదని నిర్ధారణ అయిందని తెలిపారు. పి-ఎ.ఎన్. సి.ఎ టెస్ట్ పాజిటివ్ రావడంతో వాస్క్యులై టిస్ అనే వ్యాధిగా నిర్ధారించారని డాక్టర్ చంద్రమౌళి పేర్కొన్నారు.

**తక్షణ చికిత్సగా ప్లాస్మాఫెరసిస్ (రక్త శుద్ధి) 5 సెషన్లు**

సైక్లోఫాస్ఫమైడ్ మెడిసిన్ గురువారం అర్ధరాత్రి చేర్పించి, బుధవారం నాటికి (5 రోజుల్లో) వెంటిలేటర్ తీసివేయగలిగామని తెలిపారు. ప్రస్తుతం రోగిని ఐసీయూ నుండి సాధారణ గదికి మార్చారని ఈ ఘన విజయానికి కారణమైన వైద్య బృందం డా. రత్నాకర్ రావు (పల్మనాలజిస్ట్),డా. చంద్ర మౌళి (ఇంటెన్సివిస్ట్)డా. బిపిన్ కుమార్ (నెఫ్రాలజిస్ట్) ఆర్.ఎసిసి ఇంటెన్సివ్ టీం అని సగర్వంగా చెప్పారు. వైద్యుల సమన్వయం, వేగవంతమైన నిర్ణయాలు, అత్యుత్తమ ఐసీయూ సేవలు ఉంటే ఎంత క్లిష్టమైన వ్యాధినైనా సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చని ఈకేసు ద్వారా స్పష్టమవుతోందని అన్నారు.. రోగి కుటుంబ సభ్యులే వైద్యులు కావడంతో, వారు కూడా మన వైద్యుల స్పందన, సేవలను పొగిడారని,ఇతర ప్రముఖ హాస్పిటల్స్‌లో 24 గంటలు పట్టే పరీక్షలను మన ఆర్ఎసిసి హాస్పిటల్లో 16 గంటల్లో పూర్తి చేయగలిగామని డాక్టర్ చంద్రమౌళి చెప్పారు.

# బళ్ళాకు విశ్వగురు ఉగాది పురస్కారం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విశ్వగురు వరల్డ్ రికార్డ్స్(హైదరాబాద్) వారిచే శనివారం కాకినాడ రాయల్ పార్క్ కాన్ఫరెన్స్ హాల్ నందు సంస్థ సీఈఓ సత్యవోలు రాంబాబు ఆధ్వర్యం లో ఉగాది పురస్కారాలు 2025 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ముఖ్య అతిధిగా పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం పీఠాధిపతి ఉమర్ అలీషా,తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వీరశంకర్, రాజమండ్రి కమాండెంట్ ఎస్పీ కొండా నరసింహారావు, 9 టీవీ సీఈఓ కిషోర్ కుమార్ ల చేతుల మీదుగా గత ఇరవై అయిదు సంవత్సరాలుగా ప్రజల పక్షాన ప్రజలకు అనేక ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచితంగా ప్రాథమిక వైద్య సేవలు, సామాజిక సేవలకు గాను పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు కు ఉగాది పురస్కారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ, వైస్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా పీఎంపీ అసోసియేషన్ ప్రతినిధులు కెతాతారావు, సీహెచ్ ఏడుకొండలు,అబ్దుల్ రహమాన్ ఖాన్,కె శ్రీనివాసరావు, రవికుమార్, వీరభద్రరావు తదితరులు బళ్ళా శ్రీనివాసరావును అభినందించారు.



కారింగుల సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం
## వృద్ధాశ్రమాల్లో సేవలు

**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో కారింగుల సీతామహాలక్ష్మి జ్ఞాపకార్థం రాజమహేంద్ర వరం రూరల్ బొమ్మూరు గుడ్ కేర్, రుతువృద్ధుల ఆశ్రమాల్లో వృద్ధులకు నూతన వస్త్రాలు, భోజనాలు కుటుంబ సభ్యుల సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ టీమ్ సభ్యులు ప్రత్తిపాటి నాగరాజు, సీతామహాలక్ష్మి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన యువనేత పెందుర్తి అభిరామ్

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు వారందరికీ గర్వకారణమైన, తెలుగువారి జీవన స్రవంతిలో భాగమైన, తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రివర్యులు మానవ వనరుల అభివృద్ధి మంత్రి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఆల్ టైం గవర్నెన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్‌ను ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్(మినిస్టర్) తనయుడు తెలుగుదేశం యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ కలిసి శు భాకాంక్షలు తెలియజేసారు. అనంతరం రాజానగరం నియోజకవర్గ పలు సమస్యలపై ఆయనతో చర్చించారు.



సీతానగరంలో రామాలయాల నిర్మాణానికి
## రూ.రెండు లక్షలు విరాళం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం గ్రామంలోని రెండు రామాలయాల నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఒక్కొక్క రామాలయానికి లక్ష రూపాయలు చొప్పున, రెండు లక్షల రూపాయలు విరాళం అందజేశారు. సీతానగరం గ్రామంలోని జ్ఞానోదయ రామాలయ నిర్మాణానికి సహకారం అందించాలని పడాల శ్రీనివాసు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు కోరారు. అలాగే సీతానగరం మార్కెట్ యార్డ్‌లోని రామాలయం నిర్మాణానికి సహకారం అందించాలని, మట్టా సూర్యనారాయణ, పువ్వాడ కృష్ణ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి కోరారు. స్పందించిన ఆయన ఆలయాల నిర్మాణానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. దీనిలో భాగంగా శుక్రవారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద ఒక్కో ఆలయానికి లక్ష రూపాయలు చొప్పున రెండు ఆలయాలకు రెండు లక్షలు రూపాయలు చెక్కులను ఆయా ఆలయ కమిటీ సభ్యులకు కంబాల శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం, రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, ఆళ్ల శివ నాగరాజు, ఉపాధ్యక్షులు వెంకట్, నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, భక్తుల నానాజీ, నాగ రమేష్, వీరాంజలి, ఆయా ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తపట్నంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలపడానికి సామాన్యుడు చేతికి పాలనాధికారం ఇవ్వడానికి నిరుపేదకు ఆనందంగా జీవించే హక్కును కలిగించడానికి 1982 మార్చి 29వ తేదీన మధ్యాహ్నం రెండు 30 గంటలకు తెలుగుదేశం పార్టీని ఎన్టీఆర్ స్థాపిస్తునట్టు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం మొదటి గెలుపు ఒక చరిత్ర. నాలుగు దశాబ్దాలుగా ఒక రాజకీయ పార్టీ ప్రజల గుండెల్లో నిలిచి ఉందంటే ప్రజలు కు ఆ పార్టీతో ఎంత మేలు జరిగి ఉండాలి. ఘనమైన చరిత్ర కలిగిన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవాన్నీ టి.డి.పి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి నాయకులు మండ రాంబాబు, షేక్ మీరా షరీఫ్ (రాజు), వి.గంగరాజు, చెరుకూరి వీరబాబు, మండ వెంకటరామా రావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ-ఆర్థిక సమస్యల సాధనకై
## ఉద్యమిద్దాం-యు.టి.ఎఫ్



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండల విద్యావనరులు కేంద్రంలో యు. టి. ఎఫ్. కూనవరం మండల కమిటీ ఆధ్వర్యంలో యు. టి. ఎఫ్. వ్యవస్థాపకులు అప్పారి. వెంకటస్వామి గారి వర్ధంతి మరియు అవినీతి పై నిత్యం ఉద్యమిస్తూ బలమైన సంఘం గా నిలబెట్టిన వత్సవాయి సూర్యనారాయణరాజు వర్ధంతి సభను నిర్వహించడం జరిగింది. ఈ వర్ధంతి కార్యక్రమాన్ని ఉద్దేశించి యు.టి.ఎఫ్. మండల ప్రధాన కార్యదర్శి పి.కన్నారావు మాట్లడు తూ విద్యా రంగ సంస్కరణలు కారణంగా సత్ఫలితాలు ఇవ్వకపోగా ఉపాధ్యాయులపై తీవ్రమైన పనిభారం పడుతుందని, మౌలిక సౌకర్యాల పేరిట వెచ్చించిన వేలకోట్లు వృధా అయిపోతున్నాయని, తమ బిడ్డల భవిష్యత్ కోసం అన్ని వర్గాల ప్రజలూ ప్రభుత్వ పాఠశాలవైపు చూసేలా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వం అందుకు విరుద్ధంగా వ్యవహారిండం వలన విద్యా రంగం ప్రవేటీకరణవైపు వేగంగా అడుగులు వేస్తుందని, నాణ్యమైన విద్య పేరుతో చేపడుతున్న మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు మిగిలిన ప్రభుత్వ పాఠశాలల మనుగడకు ముప్పు తెచ్చేదిగా ఉందని, మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు పేరుతో మిగిలిన పాఠశాలలను నాశనము చేయకూడదని, ఉపాధ్యాయులపై పనిభారం ముఖ్యంగా యాప్ ల భారం తగ్గించాలని చెప్పారు.

## జాతరలో పాత కక్షలతో హత్యకు పాల్పడిన ఇద్దరు యువకులు

**తాళ్లరేవు, విశ్వంవాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని పత్తిగొంది గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన మావుళ్ళమ్మ జాతరలో గ్రామంలో ఒక యువకునిపై హత్యా ప్రయత్నం జరిగింది. వివరాల ప్రకారం గ్రామంలోని ఒక యువకునీ పై పాత కక్షల నేపథ్యంలో ఇద్దరు యువకులు కలిసి ఒక యువకులపై హత్యాయత్నం చేశారు. హత్యకు పాల్పడిన ఇద్దరు యువకులు కోరంగి పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. గాయపడిన వ్యక్తి పుటాహుతిన గ్రామస్తుల సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్సకు పంపించారు. కోరింగ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఈతకోట గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారి జాతర



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్:** విశ్వ వసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించు కుని స్థానిక రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మ వారి జాతర అంగరంగ వైభవంగా గరగలు నృత్యాలతో తీన్మార్ వాయిద్యాలతో దేవుని వేష ధారానలతో జరిగినది. ఈ కార్యక్రమంలో అశే షంగా భక్తులు గ్రామ ప్రజలు భక్తులు అందరూ పాల్గొని ఈ కార్య క్రమాన్ని విజయవంతంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం 30 /3/25 నుండి 2/4/2025 వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, భక్తులకు దర్శనమును జరుగునని, ఈతకోట శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ కమిటీ వారు తెలియజేసారు.

నవోదయ ప్రవేశపరీక్షలో
## ఆదిత్య స్కూల్ విద్యార్థుల ప్రతిభ

- ఇద్దరు కవల విద్యార్థులు ఎంపిక కాగా అభినందనల వెల్లువ
- ప్రత్యేకంగా సన్మానించిన పాఠశాల డైరెక్టర్ కడియాల వెంకట్



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** నవోదయలో సీటు సాధించాలంటే బేసిక్ నాలెడ్జ్ ప్రధానమని, పాఠశాలలో నర్సరీ నుంచి అమలు చేస్తున్నామని మండల పరిధిలోని తోటపల్లి శ్రీ ఆదిత్య స్కూల్ డైరెక్టర్ కడియాల వెంకట్ అన్నారు. ఇటీవల విడుదలైన నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షలో ఎటపాక మండలం శ్రీ ఆదిత్య స్కూల్ లో కవలలు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ నేపథ్యంలో నవోదయలో 100 మార్కులకు మైపా అచ్యుత్ కుమార్ 94 మార్కులు, మైపా హర్షిత్ కుమార్ 93 మార్కులు సాధించారు. దీంతో శనివారం పాఠశాలలో డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా వెంకట్ మాట్లాడుతూ ప్రతీ ఏటా పాఠశాలలో విద్యార్థులు నవోదయలో సీటు సాధిస్తున్నారని గుర్తు చేశారు. ప్రాథమిక విద్యలో విద్యార్థులపై దృష్టి పెడతామన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం , పాఠశాల సిబ్బంది బోధనతోనే ఇటువంటి ప్రతిభ విద్యార్థులు కనపరుస్తున్నార న్నారు. భవిష్యత్తులో నవోదయ సీట్లకు వేదికగా పాఠశాల మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, సిబ్బంది నాగేంద్రమ్మ, నమ్రత, వరలక్ష్మి, కేశవి, ఖాసిం, నాగేశ్వరావు, సాంబశివరావు, ప్రసన్న, కిరణ్, ముత్తు, విద్యార్థులు పాల్గొన్నారు.

బర్లవిజయ్ సారధ్యంలో
## శ్రీగౌతమి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

- చిన్ననాటి అనుభవాలను గుర్తు చేసుకుంటూ..
ఎన్నో విషయాలు పంచుకుంటూ..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక శ్రీగౌతమి విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన 2005 -2006 పదవ తరగతి విద్యార్థులు ఆత్మీయంగా కలుసుకున్నారు. పూర్వ విద్యార్థి బర్ల విజయ్ అధ్యక్షతన స్థానిక లా హాస్పిన్ హెూటల్ లో ఈ భేటీ జరిగింది. 20 సంవత్సరాల తర్వాత కలసిన స్నేహితులందరూ ఒకరికొకసారు కుశల ప్రశ్నలు వేసుకున్నారు. ఏం చేస్తున్నావ్, ఉద్యోగం ఎక్కడ, పిల్లలు ఎంతమంది, ఏం చదువుతున్నారు.. నువ్వు అప్పుడూ ఇప్పుడూ ఒకేలా ఉన్నావ్ ఏ మార్పు లేదు. ఇలా ఒకరినొకరు ప్రశ్నలు వేసుకుంటూ అనందంగా గడిపారు. చదువుకునే రోజులను తలచుకుంటూ చిన్ననాటి అనుభవాలను నెమరువేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను ఎప్పటికీ మరిచిపోలేమని పేర్కొన్నారు. విందుభోజనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీగౌతమి విద్యా సంస్థల కరస్పాండెంట్ సుంకవల్లి రవికుమార్, పూర్వ అధ్యాపక బృందం, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకై చంద్రబాబు నాయకత్వంలో
## రాష్ట్ర అభివృద్ధికి కృషి చేద్దాం

- మండల అధ్యక్షుడు ఇల్లా చిన్నరెడ్డి

**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చింతూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం దగ్గర మండల పార్టీ అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ఆశయ సాధనకై





చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేద్దాం అన్నారు. తెలుగు దేశం పార్టీని ఆనాడు నందమూరి తారక రామా రావు కేవలం ఆరు నెలల్లో పార్టీని స్థాపించి విజయదుందబి మ్రోగించారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఈ సందర్భంగా కోరరు. ఎన్టీఆర్ విగ్రహంకు మాజీ మండల అధ్యక్షులు ఓబుల నేని రామారావు చౌదరి పూలమాల వేసి నివాళులర్పించారు. ర్యాలీగా వెళ్లి రాజీవ్ గాంధీ సెంటర్లో జెండాను ఆవిష్కరించారు ఒకరికొకరు స్వీట్ పంచుకొని పార్టీ ఆవిర్భావ రోజును పండుగగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఆకోజు నూక చారి, తివారి మధుసూదన్ రావు, వాసా శ్రీరామ్మూర్తి రెడ్డి, సయ్యద్ ఆసిఫ్, కట్టా శంకర్, దూలయ, సాల్మన్ రాజు, సురేష్ చౌదరి, నరసింహరావు చౌదరి, ముత్యాల శ్రీరామమూర్తి, నరసింహారావు చౌదరి, వినోద్, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది నాడు పి-4 విధానం ప్రారంభం

- సమాజంలో పేదరిక నిర్మూలనే లక్ష్యం
- విజయవాడలో ఆదివారం సా.5.00 గంటల నుంచి ముఖ్యమంత్రిచే ప్రారంభం
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** సమాజంలో ఉన్నత స్థితిలో ఉన్న 10 శాతం మంది వారి ద్వారా అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేదలను దత్తత తీసుకుని వారికి అండగా నిలిచి పేదరికం నుండి పైకి తీసుకురావాలనే ఒక మంచి ఆశయంతో పి-4 కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, వెలగపూడి లోని రాష్ట్ర సచివాలయం సమీపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారని తెలియ చేశారు. ప్రభుత్వ, ప్రవేట్, ప్రజల, భాగస్వామ్యంతో సమాజం లోని పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీ4 విధానంపై ప్రభుత్వం ప్రజల నుంచి సూచనలు, సలహాలు స్వీకరించడం జరుగుతోందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉగాది పర్వదినం నాడు జిల్లా నుంచి స్వయం సహాయక సంఘాలు, విద్యార్థులు, రైతులు, ఉపాధి కూలీలకు పి.4 పై వివరించి, ఆహ్వానించి ప్రత్యేక బస్సులు ద్వారా వారిని అమరావతి పి-4 ప్రారంభోత్సవ వేదిక వద్దకు తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అవసరమైన ఆర్టీసు బస్సులను , ఇద్దరు డ్రైవర్లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. బస్సులు ద్వారా కార్యక్రమానికి తీసుకువచ్చే వారిని సురక్షితంగా వారి గమ్య స్థానాలకు తిరిగి చేర్చేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలన్నారు. నోడలు అధికారి ఆధ్వర్యంలో ప్రతి బస్సుకు ఒక లైజన్ అధికారిని , పోలీస్ సిబ్బందిని నియమించాలని కలెక్టర్ ప్రశాంతి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అదరపు ఎస్పీ ఏవి సుబ్బరాజు, ఆర్డీవోలు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా ముఖ్య కార్యనిర్వణగా అధికారి ఎల్ . అప్పలకొండ, డిఆర్డిఏ పిడి ఎన్విఎస్ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, డిఐపిఆర్ఓ సిహెచ్ శ్రీనివాస్, డ్వామా పిడి ఎం నాగమల్లేశ్వరరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో నారాయణ ఉద్యోగమేళా



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల జేకేసీ ఆధ్వర్యంలో ఎ.జి.యమ్ అలీషా అధ్యక్షతన పి.జీ విద్యార్థులకు ఇ – టెక్నో ఆంగ్ల మాధ్యమిక పాఠశాల అధ్యాపక పోస్టులకు శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిజీ విద్యార్థులు రెండు వందల మందికి పైగా అత్యుత్సాహంతో పాల్గొన్నారు. విద్యార్థుల ఎంపిక వ్రాత పరీక్ష , డెమో , ఇంటర్వ్యూ మూడు విభాగాల్లో నిర్వహించి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేసారు. ఈ కార్యక్రమంలో ఎ.జి.యమ్ అలీషా మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి వారిని అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది అధ్యాపకులన్నారు. ఒక పుస్తకం వంద మంది స్నేహితులతో సమానమైతే ఒక ఉపాధ్యాయుడు వేయిపుస్తకాలతో సమానమని తెలియజేశారు. అటువంటి రంగంలో అడుగుపెట్టడం అత్యుత్తమ కార్యమని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్.కె , జె.కె.సి కో –ఆర్డినేటర్ డాక్టర్ బి.హరినాథ్ రెడ్డి, ఇంటర్న్షిప్ కో–ఆర్డినేటర్ వై.రాము, నారాయణ జోనల్ కో– ఆర్డినేటర్ గోపినాయుడు, ఉభయ గోదావరి జిల్లాల హెచ్. ఆర్ మేనేజర్ సుభద్రా దేవి,శివమోహన్, కెమిస్ట్రి, ఫిజిక్స్, మ్యాథ్స్ , బయాలజీ, జువాలజీ, తెలుగు సబ్జెక్టు హెచ్.ఓ.డి.లు,ఎ.ఓ పాల్గొన్నారు.

## ఆత్మగౌరవ నినాదంతో తెలుగుదేశం పార్టీ

# తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపింది

**రావులపాలెం, విశ్వంవాయిస్ న్యూస్** : ఆత్మ గౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన పార్టీ తెలుగుదేశం పార్టీ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేట బస్టాండ్ సెంటర్ రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన వేడుకలలో సత్యానందరావు, ఆకుల రామకృష్ణ, కె వి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. కొత్తపేట బస్టాండ్ సెంటర్‌లో నందమూరి తారక రామారావు విగ్రహా నికి పూలమా లలు వేసి నివాళులు అర్పిం చారు. అలాగే రావులపాలెం క్యాంపు కార్యాల యం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి,కేక్



కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడ తూ తెలుగు వాడి ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావును స్మరిస్తూ ఆయన సేవలను కొనియాడారు. రామారావు ముఖ్యమంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుని ప్రజల ముందుకు వచ్చి ప్రజల వద్దకు పాలనను తీసుకువచ్చారని చెప్పారు. తరువాత నారా చంద్రబాబునాయుడు పార్టీ పగ్గాలు చేపట్టి పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని గుర్తు చేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా పగ్గాలు చేపట్టిన నారా లోకేష్ పార్టీ కుటుంబ సభ్యుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కార్యకర్తలను కాపాడుకుంటు న్నారని అన్నారు. అందరి సమిష్టి కృషితో తెలుగుదేశం పార్టీ కోటి సభ్యత్వాలు నమోదును దాటి అతిపెద్ద కుటుంబంగా మారిందని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.















VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com